# టైమ్స్ ఆఫ్ వార్త

ఎడిటర్ : గూడూరు జనార్ధన్ రెడ్డి

తెలుగు దినపత్రిక

SCAN ME

తెలంగాణ | సోమవారం, 01 - జనవరి - 2024 | సంపుటి : 16 | సంచిక : 178 | పేజీలు 07 | వెల : 6/-




## శుభాకాంక్షలు




పాఠకులు, ప్రకటనకర్తలు, ఏజెంట్లు, శ్రేయోభిలాషులకు "టైమ్స్ ఆఫ్ వార్త" నూతన సంవత్సర శుభాకాంక్షలు

→ సెలవు ←

నూతన సంవత్సరం సందర్భంగా 'టైమ్స్ ఆఫ్ వార్త' కార్యాలయానికి సోమవారం సెలవు. మంగళవారం పత్రిక వెలువడదు. పునర్దర్శనం బుధవారం

# 2024కు గ్రాండ్ వెలకమ్

### హ్యాపీ న్యూ ఇయర్..

అంటూ ఏడాదిని ఫుల్ చేస్తూ యూత్ స్వాగతం పలికారు. డీజే మొదలు రంగుల లైట్ల మధ్య నడిచిన సంగీతం వింటూ డాన్స్ చేస్తూ సందడి చేశారు. రాష్ట్రం మొత్తంలో న్యూ ఇయర్ వేడుకలు ఫిక్స్ లో జరిగాయి.

## దాటవేతలొద్దు..

ఎంపీ ఎన్నికల కోడ్ పేరిట ఎగవేతలు, కోతలు పెట్టొద్దు

ఫిబ్రవరి 20 లోపే ఆరు గ్యారెంటీలపై విధానపర నిర్ణయం తీసుకోండి

ఓటాన్ అకౌంట్ కాదు.. పూర్తి స్థాయి బడ్జెట్‌ను ప్రవేశపెట్టండి

ప్రభుత్వానికి మాజీమంత్రి హరీశ్‌రావు సూచన



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :
రాబోయే లోక్‌సభ ఎన్నికల కోడ్ పేరిట ఆరు గ్యారెంటీలకు ప్రభుత్వం ఎగవేతలు, దాట వేతలు, కోతలు పెడుతుందేమోననే ఆందోళ నలో రాష్ట్ర ప్రజలున్నారని

# ప్రజల ఆశలు నెరవేరుస్తాం

**రాష్ట్ర ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు : సీఎం రేవంత్‌రెడ్డి**

**ప్రతి ఇంటా వెలుగులు నింపుతాం**

**అందరి సహకారంతో రాష్ట్రాభివృద్ధి**

**రైతు, మహిళ, యువ నామ సంవత్సరంగా కొత్త ఏడాది**

**అమరులు, ఉద్యమకారుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం**

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :
రాష్ట్ర ప్రజలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. కొత్త ఏడాదిని రైతు, మహిళ, యువత నామ సంవత్సరంగా సంకల్పం తీసుకున్నట్లు ప్రకటించారు. "అందరి సహకారంతో రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకున్నాం. నిర్బంధాలు, ఇనుప కంచెలను తొలగించాం. పాలనలో ప్రజలను భాగస్వాములను చేశాం. ప్రజాస్వామ్య పునరుద్ధరణ, పౌరులకు స్వేచ్ఛ ఉ



ంటుందన్న హామీని నిలబెట్టుకున్నాం. ఆరింటిలో రెండు గ్యారెంటీలు అమలు చేశాం. కొత్త ఏడాదిలో మిగతా గ్యారెంటీల అమలుకు సిద్ధంగా ఉన్నాం.

అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమం అందాలి. అభివద్ధిలో రాష్ట్రం అగ్రభాగాన ఉండాలి అన్నదే ప్రభుత్వ ఆకాంక్ష" అని సీఎం పేర్కొన్నారు. యువతకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించి, వారి భవిష్యత్‌కు గ్యారెంటీ ఇచ్చే దిశగా ఆలోచన చేస్తున్నామని తెలిపారు. స్థంభించినపోయిన పాలనా వ్యవస్థలో సమూల ప్రక్షాళనకు సంకల్పించామనీ, జనం గోడు వినేందుకు ప్రజా భవన్‌లో ప్రజావాణి కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు. కార్యనిర్వాహక వ్యవస్థలో మానవీయత జోడించే ప్రయత్నం చేస్తున్నామని వివరించారు. గత ప్రభుత్వంలో జరిగిన అవినీతిపై చర్యలు తీసుకుంటామనీ, దోపిడీకి గురైన తెలంగాణ ప్రజల సంపదను తిరిగి రాబడతామని తెలిపారు. ఫించన్లు, రేషన్ కార్డులు, ఇళ్ల కోసంఎదురు చూసిన వారి ఆశలు త్వరతో ఫలిస్తాయని పేర్కొన్నారు. అమరులు, ఉద్యమకారుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నామనీ, వారిపై నమోదైన కేసులను ఎత్తి వేసేందుకు చర్యలు చేపట్టామన్నారు. ఆటో కార్మికులు, అసంఘటిత కార్మికుల సంక్షేమం కోసం రూ.5 లక్షల బీమా సౌకర్యాన్ని తీసుకొచ్చామనీ, ఏండ్లుగా పెండింగ్‌లో ఉన్న జర్నలిస్టుల సమస్యలకు త్వరలో పరిష్కారం లభిస్తుందని తెలిపారు. "నా తెలంగాణ కోటి రతనాల వీణగా కోట్లాది ప్రజల సంక్షేమ వాణిగా అభివద్ధిలో శిఖరాగ్రాన నిలవాలనిప్రతి ఇంటా వెలుగులు నిండాలని" సీఎం ఆకాంక్షించారు.

## గవర్నర్ నూతన సంవత్సర శుభాకాంక్షలు

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :



రాష్ట్ర ప్రజలకు గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కొత్త సంవత్సరం ప్రజలందరి జీవితాల్లో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, శ్రేయస్సును తీసుకు రావాలని, వారి ఆశలు, ఆకాంక్షలను నెరవేర్చాలని కోరుకున్నారు. 2024లో సైతం అన్ని రకాల సామాజిక రుగ్మతలపై పోరాటాన్ని విజయవంతంగా కొనసాగించడంతో పాటు, సమానత్వం, శాంతియుత, సుస్థిర, ఆరోగ్యకర సమాజం కోసం కొత్త సంవత్సరం సందర్భంగా అందరూ పునరంకితం కావాలని పిలుపునిచ్చారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
సోమవారం,
01-01-2024


## ట్రస్మా వైరా డివిజన్ అధ్యక్షుడిగా కిరణ్



టైమ్స్ అఫ్ వార్త - వైరా

వైరా డివిజన్ ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలల యాజమాన్యాల సంఘం (ట్రస్మా) అధ్యక్షుడిగా చింతకాని మండలం నాగులవంచ శ్రీ ఆదర్శ విద్యాలయం కరస్పాండెంట్ బోడేపూడి కిరణ్ ఎంపికయ్యారు. ట్రస్మా వైరా డివిజన్ కమిటీ సర్వసభ్య సమావేశం వైరా ఠాగూర్ విద్యాలయంలో ఆదివారం జరిగింది. ఈ సమావేశానికి వైరా డివిజన్ పరిధిలోని చింతకాని, బోనకల్, వైరా, తల్లాడ, కొనిజర్ల , ఏన్కూర్ మండలాల్లోని గుర్తింపు పొందిన ప్రైవేటు పాఠశాలల కరస్పాండెంట్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వైరా డివిజన్ ట్రస్మా నూతన కమిటీని ఎన్నుకున్నారు. డివిజన్ అధ్యక్షుడిగా నాగులవంచ ఆదర్శ విద్యాలయంకు చెందిన బోడెపుడి కిరణ్, కార్యదర్శిగా తనికెళ్ల మిలీనియం పాఠశాల కరస్పాండెంట్ జోనబోయిన నరసింహారావు, కోశాధికారిగా తల్లాడ యూనివర్సల్ విద్యాలయ కరస్పాండెంట్ టీకే ప్రసన్నన్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వీరితోపాటు కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. ఈ సందర్భంగా నూతన కమిటీని పలువురు అభినందించారు ఈ కార్యక్రమంలో ట్రస్మా జిల్లా అధ్యక్షుడు కాంతారావు, జిల్లా కార్యదర్శి నాయుడు వెంకటేశ్వరరావు, జిల్లా కోశాధికారి నాసరయ్య, ఖమ్మం డివిజన్ అధ్యక్షుడు మద్దీన్, వైరా డివిజన్ కు చెందిన సంక్రాంతి రవికుమార్, కొణతం ఉమాశంకర్ , షేక్ హుస్సేన్, కే ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి మాస్టర్స్ అథ్లెటిక్స్ లో జిల్లా బృందం



### జిల్లా నుంచి సుమారు 40 మంది మహిళా పురుషులు ప్రాతినిధ్యం
### శుభారంభం పలికిన శీను నాయక్, మోతె శ్రీనివాస్
### ఆయా ఈవెంట్లలో జిల్లాకు మెరుగైన మెడల్స్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్

తెలంగాణ రాష్ట్ర స్థాయి మాస్టర్స్ అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్ పోటీలకు జిల్లా బృందం ప్రాతినిధ్యం వహించింది. హైదరాబాదులోని గచ్చిబౌలి స్టేడియంలో నిర్వహించిన ఈ టోర్నీలో నిజామాబాద్ జిల్లా మాస్టర్ అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ శీను నాయక్ నాయకత్వంలో సుమారు 40 మంది మహిళా పురుషుల విభాగంలో రాష్ట్రస్థాయి మాస్టర్స్ అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్లో ప్రాతినిధ్యం వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన మార్చ్ ఫాస్ట్ ను అద్భుతంగా ప్రదర్శించారు. ఈ మార్చి ఫస్ట్ ను ముఖ్యఅతిథిగా హాజరైన స్థానిక ఎమ్మెల్యే లాంఛనంగా గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా జరిగిన పురుషుల విభాగంలోని 10 కిలోమీటర్ల పరుగు పందెంలో 45 ఏళ్ల వయోపరిమితి కేటగిరిలో డాక్టర్ శీను నాయక్ మూడో స్థానంలో నిలిచి బ్రాంచ్ మెడల్ అందుకొని శుభారంభం పలికారు. అదేవిధంగా 40 ఏళ్ల వయో పరిమితి కేటగిరీలో మోతె శ్రీనివాస్ గోల్డ్ మెడల్ సాధించారు. అనంతరం జరిగిన మహిళా విభాగం 10 కిలోమీటర్ల పరుగు పందెంలో 35 ఏళ్ల వయోపరిమితి కేటగిరిలో కవిత సిల్వర్ మెడల్, 40 ఏళ్ల వయోపరిమితి కేటగిరిలో పల్లవి రెడ్డి బ్రాంజ్ మెడల్ సాధించారు. అదేవిధంగా 1500 మీటర్ల పరుగు పందెంలో, ఐదు కిలోమీటర్ల వాకింగ్ లో సైతం పల్లవి రెడ్డి మూడో స్థానంలో నిలిచి బ్రాంజ్ మెడల్ అందుకున్నారు. అదేవిధంగా పురుషుల విభాగంలో 35 ఏళ్ల వయోపరిమితి కేటగిరిలో చందూరు మండలంలోని గోవూర్ కు చెందిన నర్సయ్య 1500 మీటర్ల పరుగు పందెంలో సిల్వర్ మెడల్ 5 కిలోమీటర్ల పరుగు పందెంలో సైతం సిల్వర్ మెడల్ సాధించాడు. ఈ సందర్భంగా ముఖ్య అతిథుల చేతుల మీదుగా ఈవెంట్లలో ప్రతిభను చాటిన విజేతలకు ముఖ్య అతిథుల చేతుల మీదుగా మెడల్స్, సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ జిల్లా మాస్టర్స్ అథ్లెటిక్స్ అసోసియేషన్ బాధ్యతలు కే. వీ. కిరణ్ కుమార్, నీతారెడ్డి, శివకుమార్, పల్లవి రెడ్డి, దశరథ్, దినేష్, బాగా రెడ్డి, రేఖా రాణి తదితరులు పాల్గొన్నారు.

## ఆకతాయిల ఆగడాలను అరికట్టాలి....

### ఏబీవీపీ నాయకులు..



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

మందుబాబుల ఆగడాలను అరికట్టాలని ఆదివారం బోధన్ రూరల్ ఎస్ఐ నాగ్ నాథ్ కు ఏబీవీపీ నాయకులు వినతిపత్రం అందజేశారు. బోధన్ మండలంలోని అమ్దాపూర్ గ్రామ శివారులో గల కస్తూర్బా బాలికల విద్యాలయం పరిసరాలలో, ఉన్న డబుల్ బెడ్రూమ్ ఇండ్ల మధ్యలో మందు బాబులు రాత్రి, పగలు తేడా లేకుండా తరచు మద్యం సేవించి విద్యార్థుల కిటికీల వద్ద శబ్దాలు చేస్తు కిటికీలను తడుతున్నారని, దీంతో విద్యార్థినులు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారని తెలిపారు. విద్యార్థినిల చదువుకు ఆటంకం కలిగిస్తూ ఇబ్బందులకు గురిచేస్తున్న ఆకతాయిలపై చర్యలు తీసుకోవాలని వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో తాన్ సింగ్, రవీందర్, నవదీశ్, లతీరాం, సూర్యకుమార్, లక్ష్మణ్ చౌహాన్ తదితరులు ఉన్నారు.

## బాధ ఆవేదన నుంచి పుట్టిందె కవిత్వం

### ప్రముఖ కవి నగ్నముని

టైమ్స్ అఫ్ వార్త - ఖమ్మం




బాధ ఆవేదన నుంచి పుట్టింది కవిత్వం అని ప్రముఖ కవి నగ్నముని అన్నారు. ఈరోజు ఖమ్మం నగరంలో జడ్పీ మీటింగ్ హాల్లో కన్నోజు ఫణి మాధవి రచించిన తొలి కవిత పుస్తకం స్నిగ్ధ స్మృతిలో సామభేద కవితల పుస్తక ఆవిష్కరణ ప్రముఖ కవులు దిగంబర కవిత్వం ఉద్యమం సారథి నగ్నముని చేతుల మీదుగా ఆవిష్కరణ జరిగింది. సభా కార్యక్రమం ప్రముఖ కవయిత్రి తోట సుభాషిని స్వాగత వచనంతో ప్రారంభమైంది. ముందుగా మొదటి ప్రతిని ఫణి మాధవి భర్త వైద్యులు డాక్టర్ కే యు భాస్కర్ కి అందించడం జరిగింది. ఈ సభకు అధ్యక్షత డాక్టర్ శిలా లోలిత వహించారు. సామభేద కవితల పుస్తకాన్ని ప్రముఖ కవులు ఆకెళ్ళ రాఘవేంద్ర కి అంకితం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సభలో ప్రముఖ కవి దిగంబర కవిత్వం ఉద్యమం సారధి నగ్నముని , ఐఏఎస్ ట్రైనర్ మోటివేషనల్ స్పీకర్ ఆకెళ్ళ రాఘవేంద్ర , కవి సంగమం స్థాపకులు కేంద్ర సాహిత్య అకాడమీ సభ్యులు యాకూబ్ , సిద్దిపేట జిల్లా సెషన్స్ జడ్జ్ కన్నోజు మురళీమోహన్, కవి విమర్శకులు ప్రసేన్ లు మాట్లాడుతూ ఈ కవితా సంకలన పుస్తకం బాధ ఆవేదన లోనుంచి పుట్టిన పుస్తకమే స్నిగ్ధాస్మృతిలో సామభేద పుస్తకము ఎన్నో ఆలోచనలకు ప్రశ్నలకు సమాధానం ఈ పుస్తకం ప్రపంచ సాహిత్యం అధ్యయన ఆవశ్యకతను తెలియజేసిందన్నారు. అంతేకాకుండా అధ్యయనం ఆవశ్యకతను గుర్తు చేసిందని చెప్పారు. తెలంగాణ సాహితి రాష్ట్ర కన్వీనర్ నవ తెలంగాణ ఎడిటర్ కే. ఆనందాచారి మాట్లాడుతూ సమాజ హితం కోసం సాహిత్యం రావాలని అన్నారు. అనంతరం ప్రముఖ కవయిత్రి మువ్వా జయశ్రీ నిర్వాహణలో అతిధులకు సత్కారం జరిగింది. సభా సమన్వయం రాజేశ్వరి రామాయణం నిర్వహించారు. యువ కవులు కేంద్ర సాహిత్య అకాడమీ స్వీకర్త తగుళ్ల గోపాల్ ఫణి మాధవి కి జ్ఞాపిక అందించారు. ఈ కార్యక్రమంలో అతిథులుగా కుమారు కూనపు రాజు, మువ్వా శ్రీనివాసరావు, నీలిమ పి ఎస్ రావు, సునంద ఊర్మిళ, వైష్ణవి శ్రీ. నాగళ్ళ రమేష్, సుధా మురళి, లీడ్ లైబ్రరీ స్థాపకులు కాసుల రవికుమార్, విద్యా ఫౌండేషన్ వ్యవస్థాపకులు బిల్లా మహేందర్, నిర్మల రాణి తోట, మందారపు హైమావతి, రూపా రుక్మిణి, సరసిజా పెనుగొండ, లక్ష్మీ శ్రీ, బెండ హరీష్ గౌడ్, పేర్ల రాము, స్వప్న బార్వాక్, నిర్మల నందిగామ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎస్ఎఫ్ఐ 54వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) నిజామాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో స్థానిక నాందేవే వాడ జిల్లా కార్యాలయంలో ఎస్ఎఫ్ఐ 54వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు రాచకొండ విఘ్నేష్ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బొడ అనిల్ మాట్లాడుతూ.. విద్యార్థి పోరాటాలకు దిక్సూచి అయిన భారత విద్యార్థి ఫెడరేషన్ 1970 డిసెంబర్ 30, 31 తేదీలలో కేరళ రాష్ట్రంలోని త్రివేంద్రం పట్టణంలో ఆవిర్భవించి అధ్యయనం - పోరాటం అనే నినాదాలతో దేశవ్యాప్త విద్యారంగ సమస్యలపై నిరంతరం పోరాటాలు నిర్వహిస్తూ స్వాతంత్రం, ప్రజాస్వామ్యం, సోషలిజం లక్ష్యాలతో గత 54 సంవత్సరాలుగా విద్యార్థులను, ప్రజలను చైతన్యపరుస్తూ భగత్ సింగ్, సావిత్రి బాయి, అంబేద్కర్ లాంటి మహనీయుల స్ఫూర్తితో సమసమాజన స్థాపనకై కృషి చేస్తుందన్నారు. అదేవిధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబించే విద్య వ్యతిరేక విధానాలపై నిరంతరం మిలిటెంట్ పోరాటాల నిర్వహిస్తూ, ప్రాణ త్యాగాలకు కూడా వెనుకాడని ఏకైక విద్యార్థి సంఘం ఈ ఎస్ ఎఫ్ ఐ అని అన్నారు. అదేవిధంగా దేశంలో అత్యధిక మెంబర్షిప్ కలిగిన సంఘం ఎస్ఎఫ్ఐ అని కొనియాడారు. కొఠారి కమిషన్ ప్రకారం విద్యపై కేంద్ర ప్రభుత్వం 10% నిధులు, రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్లో 30% కేటాయించాలని పేర్కొన్న పాలక ప్రభుత్వాలు విద్యను విస్మరించడం దారుణమని అన్నారు. భారతదేశానికి స్వాతంత్రం వచ్చి 76 సంవత్సరాలు గడుస్తున్న ఇప్పటికి విద్యను కొనుక్కునే పరిస్థితిలోనే ఉండటం దారుణం అని ఆవేదన వ్యక్తంచేశారు. అదే విధంగా కేంద్ర ప్రభుత్వం నూతన జాతీయ విద్యావిధానం పేరుతో కార్పొరేట్ వారికి లాభం చేకూరేలా చేస్తూ పేద విద్యార్థులను చదువుకు దూరం చేసే కుట్ర చేస్తు%శీ%దన్నారు. ఈ నూతన జాతీయ విద్యావిధాన రద్దుకై మేధావులు, విద్యార్థులను కలుపుకొని పోరాటాలు కొనసాగిస్తుందని తెలియచేసారు. అంతేకాకుండా మహిళలపై జరుగుతున్న దాడులకు వ్యతిరేకంగా పోరుబాట చేయాలని, అమ్మాయిలను పుట్టనిద్దాం - చదవనిద్దాం - ఎదగానిద్దాం - కాపాడుకుందాం అనే నినాదాలను ముందుకు తీసుకపోవాలని సూచించారు. ఈ దేశానికి ప్రత్యామ్నాయ విద్యా విధానానికి తీసుకొచ్చేంతవరకు పోరాటాలు చేస్తున్నే అందరికి విద్య - అందరికి ఉపాధి కల్పనకై కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా కార్యదర్శులు గంగదరప్ప, పెద్ది సూరిలు జిల్లా ఉపాధ్యక్షులు నాగరాజు, మహేష్, జిల్లా సహాయ కార్యదర్శి విశాల్, జిల్లా కమిటీ సభ్యులు వేణు, గణేష్, సందీప్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## పద్మావతి మల్లన్న కళ్యాణం కమనీయం

### పెద్ద ఎత్తున బోనాలతో తరలివచ్చిన మహిళలు...



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ మండలం ఊట్ పల్లి గ్రామంలో గ్రామ కమిటీ ఆధ్వర్యంలో పద్మావతి మల్లన్న కళ్యాణ మహోత్సవ వేడుకలు ఆదివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు.కళ్యాణ మహోత్సవానికి గ్రామంలోని గుట్టపై గల పద్మావతి మల్లన్న ఆలయానికి గ్రామ పెద్దలు చామకూర మోహన్ రెడ్డి దంపతులతో పాటు సాయిరెడ్డి,గంగారెడ్డి దంపతులు బాజా భజం త్రీలతో ఊరేగింపుగా బయలుదేరి పట్టు వస్త్రాలు సమర్పించారు.గ్రామంలోని మహిళలు బోనాలతో డప్పు చప్పుళ్లతో మంగళ హారతులతో మల్లన్న గుట్టపైకి వచ్చారు.జాతర మహోత్సవానికి చుట్టు ప్రక్క గ్రామాల, మండలాల నుండి భక్తులు,మహిళలు అధిక సంఖ్యలో తరలి వచ్చి కళ్యాణ మహోత్సవాన్ని తిలకించారు.బోధన్ మండల కాంగ్రెస్ నాయకులు టీపీసీసీ డెలి గేట్ గంగా శంకర్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగేశ్వర్ రావు, సంజీవ్ రెడ్డి లు స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్బంగా మహోత్సవానికి విచ్చేసిన ప్రజలకు, భక్తులకు,మహిళలకు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్య క్రమంలో ఆలయ కమిటీ సభ్యులు,గ్రామస్థులు,మహిళలు,కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

## దివ్యాంగుల మధ్య మాధవి రెడ్డి జయంతి వేడుకలు

### దివ్యాంగుల సంక్షేమానికి రూ.25 వేల విరాళం

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

గత తొమ్మిది సంవత్సరాల క్రితం మరణించిన మాధవి రెడ్డి జయంతి వేడుకలను స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రీ కన్స్ట్రక్షన్ లోని దివ్యాంగుల మధ్య నిర్వహించారు. ఈ సందర్భంగా మాధవి రెడ్డి జ్ఞాపకార్థం ఆమె తల్లిదండ్రులు బి. వి. రమణారెడ్డి, లక్ష్మీదేవిని కలిసి దివ్యాంగ విద్యార్థుల మధ్య జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ విధంగా దివ్యాంగుల మధ్య వారి కూతురు జయంతిని జరుపుకోవటం తో తమ మనుషులకు ఎంతో ఉపశమనం కలుగుతుందని తెలిపారు. మాధవి రెడ్డి పేరుతో ఫౌండేషన్ ఏర్పాటు చేసుకొని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చెప్పారు ఇందులో భాగంగా దివ్యాంగుల సంక్షేమం తో పాటు వారి ఎదుగుదల కోసం 25 వేల రూపాయల విరాళాన్ని చెక్కు రూపంలో అందజేశారు. అదేవిధంగా దివ్యాంగులు అభ్యున్నతి కోసం కృషి చేస్తున్న స్నేహ సొసైటీ సిబ్బందికి తమ వంతు సహాయ సహకారాన్ని అందిస్తామని తెలిపారు. అనంతరం స్నేహ సొసైటీ కార్యదర్శి సూరి సిద్దయ్య మాట్లాడుతూ కన్న కూతురు దూరమై దివ్యాంగులు ఉన్నవారికి సహాయ సహకారాలు అందించేందుకు ముందుకు రావడం అంటే రమణారెడ్డి లక్ష్మీదేవి దంపతుల మానవత్వానికి, మంచి మనసుకు నిదర్శనం అని వారి దాతృత్వాన్ని ఆయన ప్రశంసించారు. స్వర్గీయ మాధవరెడ్డి తల్లిదండ్రులు గత కొన్ని



సంవత్సరాలుగా వారి కూతురు జయంతి వేడుకలను దివ్యాంగుల మధ్య జరుపుకుని వారికి అవసరమైన నిత్యావసర వస్తువులను, విరాళాన్ని స్నేహ సొసైటీకి అందిస్తున్నారని ఈ సందర్భంగా వారికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాధవి రెడ్డి కుటుంబ సభ్యులు సుబ్బలక్ష్మి, స్నేహ సొసైటీ ప్రిన్సిపల్ ఎస్. జ్యోతి, వైస్ ప్రిన్సిపల్ రాజేశ్వరి, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

## దరఖాస్తు ఫారాలు విక్రయిస్తే చర్యలు తప్పవు

### జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్ నారెడ్డి మోహన్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - కామారెడ్డి ప్రతినిధి

ప్రజా పాలన దరఖాస్తులను పలు జిరాక్స్ సెంటర్లు మండలంలో విక్రయిస్తున్నాయని పత్రికల్లో వచ్చిన కథనానికి స్పందిస్తూ, జిరాక్స్ సెంటర్లో దరఖాస్తు ఫారాలు విక్రయిస్తే చర్యలు తప్పవని ఆదివారం జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్ నా రెడ్డి మోహన్ రెడ్డి ఒక ప్రకటనలో హెచ్చరించారు. ప్రభుత్వం ఉచితంగా ఫారాలను అందిస్తుందని, ఒకవేళ ఎక్కడైనా నిలువ లేకపోతే, తర్వాత రోజు ప్రభుత్వమే సరపర చేస్తుందని, ప్రజలు ఫారాలను కొనుగోలు చేయవద్దని సూచించారు. అధికారులు దరఖాస్తు ఫారాల సమస్యపై వెంటనే స్పందించి, సమస్య పరిష్కారానికి కృషి చేయాలని ఆయన వారికి సూచించారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS

టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక

సోమవారం,
01-01-2024



# ఎమ్మార్పీఎస్ ఉద్యమాన్ని నిర్మాణాత్మకంగా బలోపేతం చేయాలి



**గ్రామాలను దండోరోద్యమ కేంద్రాలుగా మారాలి....**

**మాదిగ విద్యార్థులు వర్గీకరణ పోరాటం లో భాగస్వామ్యం కావాలి...**

**- మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ ( ఎం. ఎస్. ఎఫ్)స్టేట్ సెక్రటరీ బైరపోగు శివకుమార్ మాదిగ.....**

టైమ్స్ ఆఫ్ వార్తు బాన్సువాడ:

ఎమ్మార్పీఎస్ ఉద్యమాన్ని శాస్త్రీయంగా సైద్ధాంతికంగా, నిర్మాణాత్మకంగా బలోపేతం చేస్తూ పది రోజుల్లో క్షేత్రస్థాయిలో కమిటీల నిర్మాణాన్ని చేపడుతూ నాయకత్వం శ్రమించాలనీ మందకృష్ణ మాదిగ గారి నాయకత్వంలో అన్ని విధాలుగా జాతిని సిద్ధం చేయాలని మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్( ఎం. ఎస్. ఎఫ్.) కార్యదర్శి బైరపోగు శివకుమార్ మాదిగ పిలుపునిచ్చారుబాన్స్‌వాడ ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో ఆదివారం ఎమ్మార్పీఎస్, ఎంఎస్ఎఫ్, ముఖ్యనాయకుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఎం ఎస్ ఎఫ్ జిల్లా అధ్యక్షులు మెక్కా సాయి అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ.. " ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ చట్టబద్ధత కోసం మాదిగ జాతి చేస్తున్న ఉద్యమం ప్రస్తుతం చాలా కీలక దశకు చేరిందని అన్నారు. దేశ ప్రధాని నరేంద్ర మోడీ మీద నమ్మకం ఉన్నదని, కోర్టు ప్రక్రియను పూర్తి చేసుకొని వర్గీకరణ అతి త్వరలో జరగడం ఖాయమని అన్నారు. 30 ఏళ్లుగా మాదిగల, ఉపకులాల హక్కుల కోసం పోరాడుతూనే, సమాజంలోని అన్ని వర్గాల పక్షాన నిలబడి పాలకులతో పోరాడుతూ సమాజానికి సంక్షేమ ఫలాలు అందించిన చరిత్ర ఎమ్మార్పీఎస్ కే ఉన్నదని, ఆపోరాట ఆవశ్యకతను వివరిస్తూ మందకృష్ణన్న నాయకత్వంలో ఉద్యమాన్ని బలోపేతం చేయాలనికోరారు. ఈసమయంలో జాతి భవిష్యత్తు కోసం మాదిగలంతా ఏకమై ఉద్యమం వైపు కదలాలని అన్నారు. పోరాటంలో వీరులుగా ముందుకు సాగుతున్న మాదిగ బిడ్డలు రాజకీయ శక్తిగా ఎదగడానికి చైతన్యం పెంచుకోవాలని అన్నారు. నెలరోజుల పాటు ఎమ్మార్పీఎస్ అన్ని అనుబంధ విభాగాలు కమిటీలను నిర్మాణం చేయాలని, మహాజన సోషలిస్టు పార్టీని, సుశక్తులైన జాతి యువతను ఎమ్మార్పీఎస్ లో, విద్యార్థినీ, మహిళా, ఉద్యోగ, మేధావి వర్గాలను ఏకం చేసి అనుబంధ విభాగాలను పూర్తి స్థాయిలో నిర్మాణం చేయాలని, జాతి యావత్తును మంద కృష్ణ మాదిగ నేతృత్వంలో జరుగుతున్న పోరాటానికి అండగా సైన్యంలా నిలబడేలా సిద్ధం చేసెందుకు శక్తి వంచన లేకుండా శ్రమించాలని అన్నారు. ఈ కార్యక్రమం లో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు కంతి పద్మ రావ్, ఎమ్మార్పీఎస్ మహిళా నాయకులు రాలు లక్ష్మి, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు బాలరాజు, ఎం ఎస్ ఎఫ్ జిల్లా అధ్యక్షులు మెక్కాసాయి,డక్కాయా,టేకుర్ల సాయిలు ,లలిత,సుమలత,ఎర్రోళ్ల సాయిలు, గారిగ్గాలా గంగ ప్రసాద్,హనుమాన్,మానయ్య, ప్రతాప్,తదితరులు పాల్గొన్నారు.

## ఆఫీసర్స్ క్లబ్ నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ ఆఫీసర్స్ క్లబ్ నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారులు శశిధర్ రెడ్డి, అరవింద్ కుమార్ తెలిపారు. అధ్యక్షులుగా జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు,ఉపాధ్యక్షులుగా జిల్లా పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్, జిల్లా అదనపు కలెక్టర్ యాదిరెడ్డిలతో పాటు టిపిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షుడు తాహెర్ బిన్ హందాన్, సెక్రటరీగా చిల్వేరి సత్యం సత్యనారాయణ, జాయింట్ సెక్రటరీగా కే. వెంకట్ రాములు, ట్రెజరర్‌గా రిటైర్డ్ ఎస్ టి ఓ బి. గంగాకిషన్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆఫీసర్స్ క్లబ్ ఉపాధ్యక్షుడు తాహేర్ బిన్ హందాన్ మాట్లాడుతూ 70ఏళ్ల చరిత్ర గల క్లబ్ ను ఇతర ప్రాంతానికి తరలించకుండా ఇక్కడే ఉండే విధంగా మాజీ మంత్రి పి. సుదర్శన్ రెడ్డి సహకారంతో కాపాడుకుంటామని అన్నారు. క్లబ్ అధ్వర్యంలో అనేక సామాజిక సేవా కార్యక్రమాలతో పాటు క్రీడా పోటీల నిర్వహణకు తోడ్పడతామని క్లబ్ సెక్రటరీ చిల్వేరు సత్యనారాయణ అన్నారు.

## నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన డిసిసి అధ్యక్షుడు మోహన్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



జిల్లా ప్రజలకు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలకు నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి 2024 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.కొత్త సంవత్సరం శాంతి,సంపద,ఆరోగ్యాన్ని మీకు కలిగిస్తుందని ఆశిస్తూ కొత్త ఆశలకు ఊపిరి పోసు కొని రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో మీ అందరి సహ కారంతో రాష్ట్రాన్ని అబివృద్ధిలో ముందుకు తీసుకు వెళ్దామని ఆకాంక్షించారు.మీరు సుఖ సంతోషాలతో సిరిసంపదలతో జీ వించాలని కోరుకుంటూ మీకు, మీ కుటుంబ సభ్యులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

## మన్ కీ బాత్ కార్యక్రమన్ని కార్యకర్తలతో కలసి వీక్షించిన ఎమ్మెల్యే ధన్పాల్



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిజామాబాదు నగరం లోని 9వ డివిజన్ లో బీజేపీ ఖిల్లా మండల శాఖ ఎస్టి మోర్చా అధ్యక్షుడు సుందర్ రాథోడ్ నివాసంలో టిఫిన్ బైఠక్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. అక్కడికి పెద్ద ఎత్తున కార్యకర్తలు రావడంతో వాళ్ళతో కలిసి నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా భారత్ ప్రధాన మంత్రి నిర్వహించే మన్ కీ బాత్ కార్యక్రమాన్ని వీక్షించారు. ప్రధాని పేదల సమస్యలు బడుగుల ఆశయలను వెలికి తీయడానికి ఈ మన్ కీ బాత్ కార్యక్రమం కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు నాగోళ్ళ లక్ష్మి నారాయణ, మండల అధ్యక్షుడు పుట్ట వీరేందర్, కోడూరు నాగరాజ్, సాయినాథ్, కిరణ్, మఠం పవన్, డివిజన్ నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి తైక్వాండో కు ఎంపికైన అక్షరను అభినందించిన చైర్మన్ బస్వా



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్

జాతీయస్థాయి తైక్వాండో ఛాంపియన్షిప్ పోటీలకు ఎంపికైన అక్షర శ్రీనిధి ని అమేజింగ్ టైక్వాండో అకాడమీ చైర్మన్ బస్వాపురం లక్ష్మీనరసయ్య ఆమెను అభినం దించారు. ఈ నెల 31న మధ్య ప్రదేశ్ లో జరిగిన జాతీయ స్థాయి ఛాంపియన్ షిప్ కు ప్రాతినిధ్యం వహించడం గర్వకారణం అని ఆయన అన్నారు. అక్షర ఇటీవల వికారాబాద్ లో జరిగిన రాష్ట్ర స్థాయి తైక్వాండో లో గోల్డ్ మెడల్ సాధించిదని, జాతీయ స్థాయిలో సైతం తప్పకుండా గోల్డ్ మెడల్ సాధిస్తుందనే నమ్మకం ఉందని ఆయన ఆశభావం వ్యక్తం చేశారు. కోచ్ మనోజ్ కుమార్ శిక్షణలో ఈ క్రీడాకారిణి భవిష్యత్తులో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించే అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కోచ్ మనోజ్ పాల్గొన్నారు.

## ఎంపీ వద్దిరాజు సమీప బంధువు మృతి



టైమ్స్ అఫ్ వార్త - ఖమ్మం

తమ సమీప బంధువు భూపతి వెంకట్రామయ్య మృతి పట్ల వద్దిరాజు, గంగుల కుటుంబీకులు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. హైకోర్టు డిప్యూటీ రిజిస్ట్రార్ గా సేవలందించి పదవీ విరమణ చేసిన వెంకట్రామయ్య (88ఏండ్లు) ఆదివారం తెల్లవారుజామున మరణించారు. విషయం తెలిసిన వెంటనే రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర కుటుంబ సభ్యులతో కలిసి హైదరాబాద్ సుందర్ నగర్ లో ఆయన నివసిస్తున్న భాస్కరా సిగ్నేచర్ అపార్ట్ మెంట్ కు చేరుకుని వెంకట్రామయ్య మృతదేహంపై పూలమాల వేసి, పాడే మోసి ఘనంగా నివాళులర్పించారు. ఆ తర్వాత సంజీవరెడ్డి నగర్ లోని శ్రీహరిశ్చంద్ర శ్మశానవాటికలో జరిగిన వెంకట్రామయ్య అంతిమ సంస్కారానికి ఎంపీ రవిచంద్ర తన అన్న వద్దిరాజు దేవేందర్, తమ్ముడు వద్దిరాజు వెంకటేశ్వర్లు, కుమారులు నిఖిల్ చంద్ర, నాగరాజులతో కలిసి హాజరయ్యారు.గంగుల సందీప్-డాక్టర్ గంగుల గంగాభవాని, వద్దిరాజు విజయలక్ష్మి, వద్దిరాజు ఇందిర, వద్దిరాజు అనీల తదితరులు వెంకట్రామయ్యకు నివాళులర్పించారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని వద్దిరాజు,గంగుల కుటుంబసభ్యులు భగవంతున్ని ప్రార్థించారు.

## నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

టైమ్స్ అఫ్ వార్త - ఖమ్మం



నూతన సంవత్సరం 2024 లోకి అడుగుపెడుతున్న నేపథ్యంలో తెలంగాణ ప్రజలకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కొత్త ఏడాది.. కొత్త ఆశలు.. కొత్త కోరికలు.. కొత్త లక్ష్యాలు.. కొత్త ఆశయాలు.. కొత్త నిర్ణయాలు.. కొత్త వేడుకలు.. కొత్త ఉత్సాహం మీతో కలకాలం ఉండాలని కోరుకున్నారు. 2024లో ఇంటింటా ఆనందాలు, ప్రతీ కుటుంబంలో అభివృద్ధి కాంతులు వెల్లి విరియాలని, తెలంగాణలోని అన్ని సామాజిక వర్గాలు సుస్థిరమైన అభివృద్ధి పథంలో ప్రయాణించేలా కాంగ్రెస్ ఇందిరమ్మ పాలన ఉంటుందన్నారు.రాష్ట్ర ప్రజలతో పాటు, ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగువారందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు..

## ఫ్లవర్ బొకేలకు బదులుగా నోట్బుక్స్, బ్యాంకెట్లతో రండి

**జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్



ఆంగ్ల నామాది నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని శుభాకాంక్షలు తెలియ జేసేందుకు వచ్చేవారు పూల బొకేలకు బదులు నోట్ బుక్కులు, పెన్నులు, దుప్పట్లు వంటి వాటిని తీసుకు రావాలని జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు ఆదివారం ఒక ప్రకటనలో కోరారు. శుభాకాంక్షల రూప కంగా సమకూరిన నోట్ బుక్కులు, పెన్నులు, దుప్పట్లను పేద విద్యా ర్థులకు అందజేయడం జరుగుతుందన్నారు. కావున పూల బొకేలు అందించదల్చిన వారు వాటి స్థానంలో నోట్ బుక్స్, బ్లాంకెట్స్ అందిస్తే విద్యార్థులకు అవి ఎంతో ఉపయుక్తంగా నిలుస్తాయని అన్నారు. కాగా, నూతన సంవత్సరం సందర్భంగా జిల్లా పాలనాధికారి సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (న్యూ కలెక్టరేట్) లో సోమవారం ఉదయం 11 గంటల నుంచి అందుబాటులో ఉంటారని కలెక్టర్ కార్యాలయ వర్గాలు తెలిపాయి.

## చిన్నారి చిచ్చర పిడుగు బాస చ్కైత్రకు ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ అచీవర్ అవార్డు




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

మూడేళ్ల అతి చిన్న వయసులోనే ఆ చిచ్చర పిడుగు,ఇంకా పాఠశాలకు వెళ్లకుండానే ఇంట్లోనే ఉంటూ విషయ పరిజ్ఞానం పై పట్టు సాధించి అరుదైన ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ అచీవర్ అవార్డును సాధించింది. నిజామాబాద్ నగరంలోని స్థానిక గాయత్రి నగర్‌కు చెందిన బాస చ్కైత్ర 17 జాతీయ పండగలను,12 జాతీయ గుర్తులను,13 అంతరిక్ష వస్తువులను, 26 శరీర భాగాలను,26 రకాల జంతువులను, 22 రకాల కూరగాయలను, 21 పండ్లను,13 రంగులను,8 రకాల ఆకారాలు ( ట్రైయాంగిల్, స్క్వేర్,సర్కిల్ తదితర) గుర్తు పట్టడంతో పాటు 26 అల్ఫాబెట్స్ కి సంబంధించిన వస్తువుల పేర్లను,11 ఇంగ్లీష్ రైమ్స్ ని ధారాళంగా తడ బడ కుండా చెప్పేస్తుంది.ఈ పాప ప్రతిభను గుర్తించి ఐ.బి.ఆర్ సంస్థ ఇటీవల నిర్వహించిన ఒక కార్య క్రమంలో చైత్ర ధారాళంగా చెప్పిన వాటిని,ఆమె ప్రతిభా పాటవాలను ప్రత్యక్షంగా చూసి ఇండియా బుక్ ఆఫ్ రికార్డు సంస్థ వారు ఆచీవర్ అవార్డును ప్రదానం చేశారు. ఇండియా బుక్ ఆఫ్ రికార్డు సంస్థ అనేది ఇండియాలోని ఆయా రాష్ట్రాల్లో గల అత్యుత్తమ వ్యక్తుల ప్రతిభను గానీ లేదా ఒక సంస్థ సాధించిన ప్రగతిని గానీ భద్రపరచి భావితరాలకు స్పూర్తిని అందించే సంస్థ.దీనిలో భాగంగా తెలంగాణ రాష్ట్రంలోని నిజామాబాద్ నగరానికి చెందిన గాయత్రి నగర్‌కు చెందిన బాస చ్కైత్ర ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్‌లో స్థానం సంపాదించడం పట్ల పలువురు మేధావులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అచీవర్ అవార్డును అందు కోవడం అభి నందనీయ మంటూ పలువురు ప్రశంశలు కురిపిస్తున్నారు.చ్కైత్రకు ఐ బి ఆర్‌లో స్థానం దక్కడంతో ఆమె తల్లిదండ్రులు బ్యాక్ ఉద్యోగిని అన్నపూర్ణ, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ సుశీల్ కుమార్‌లు హర్షం వ్యక్తం చేశారు. తమ పాప ఇప్పటి వరకు స్కూల్ కూడా వెల్ల లేదని, ఇంట్లో ఉంటూ విషయ పరిజ్ఞానంపై పట్టు సాదించి అచీవర్ అవార్డును కైవసం చేసుకుందన్నారు.

## ఎడపల్లి లో వికసిత్ భారత్ సంకల్పయాత్ర





టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీహయాంలో ఈతొమ్మిదేళ్లలో భారత్ ఎంతో అభివృద్ధి చెందిందని పలువురు బీజేపీ నాయకులు అన్నారు.ఎడపల్లి మండల కేంద్రంలోని బాపూనగర్, జైతపూర్, గ్రామలలో వికసిత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డ్రోన్ ద్వారా ఎరువుల స్ప్రే పై ప్రత్యక్షంగా చూపించారు. తొమ్మిదేళ్లలో ప్రతి గ్రామంలో రోడ్లు, మరుగు దొడ్లు, విద్యుత్ సౌకర్యాలు కల్పించామన్నారు. కోవిడ్ సమయంలో దేశంలో 80కోట్ల మందికి నెలకు ఐదుకిలోల చొప్పున ఉచితంగా బియ్యం పంపిణీ చేసినట్లు తెలిపారు. ఆయుష్మాన్ భారత్ ద్వారా రూ.5లక్షల వరకు ఆరోగ్య సంరక్షణ పథకం అమలు చేశామన్నారు.అర్హులై కేంద్ర పథకాలు అందని వారిని ఈయాత్ర ద్వారా గుర్తించి లబ్ధి చేకూర్చడం జరుగు తుందని అన్నారు. ఈ మేరకు వికసిత్ భారత్ పోస్టర్లను ఆవిష్కరించారు.ఈకార్యక్రమంలో సర్పంచ్లు మేగవత్ సునీత రవి, లక్ష్మి రాంగోపాల్ రెడ్డి, సూపర్డెంట్, ఉపసర్పంచ్ లు, ఫ్యాక్ట్ కంపెనికి చెందిన నిర్మల,బ్యాంక్ మేనేజర్, సెక్రటరీ స్వర్ణలత, ఏఎన్ఎంలు దేవకర్ణ, ఏంఎల్ హెచ్పి శైలజ,ఆరోగ్య శ్రీ విద్య, అంగన్వాడి టీచర్ లలిత, ఆశవర్కర్ రంగమ్మ, సుజాత, గ్యాస్ ఏజెన్సీ డీలర్లు, వైద్య సిబ్బంది వార్డుమెంబెర్స్ గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
సోమవారం,
01-01-2024



# రాష్ట్ర నాయకత్వం పచ్చ జెండా ఊపడమే తరువాయి

**జహీరాబాద్ లోక్‌సభ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ టికెట్ రెసులో ఎన్నారై డా. ఎస్ ఉజ్వల్ రెడ్డి..?**

**నియోజకవర్గం నుండి ఘన విజయం సాదించి సిఎం రేవంత్ రెడ్డికి గిఫ్ట్ గా ఇస్తా...డా.ఉజ్వల్ రెడ్డి..**

టైమ్స్ ఆఫ్ వార్త – హైదరాబాద్



తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలలో అపూర్వ విజయం సాధించి కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోలో ప్రకటించిన పథకాలను అమలు చేయడానికి ఆచి తూచి ముందుకు అడుగులేస్తూ ఒకపక్క అందివచ్చిన విజయాన్ని ఆస్వాదిస్తూనే 2024లో జరగనున్న లోక్‌సభ ఎన్నికలలోనూ ఇదే తరహా విజయం కైవసం చేసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో దూసుకుపోవడానికి సంసిద్ధంగా వుందని రాజకీయ పరిశీలకుల విశ్లేషణ. ప్రత్యర్థుల కంటే ఒక అడుగు ముందు వుండి స్పష్టమైన అంచనాలతో గెలుపే లక్ష్యంగా పనిచేయడానికి సిఎం రేవంత్ రెడ్డి టీం పోటీకి నిలపవలసిన అభ్యర్థుల విషయంలో కూలంకషంగా పరిశీలించి నిర్ణయం తీసుకోవడమే గెలుపులో సగభాగం పాత్ర నిర్వహిస్తుందనేది పరిశీలకుల భావన. సాధారణంగా కాంగ్రెస్ పార్టీ అంటే ఢిల్లీ అధిష్టానం నిర్ణయం లేకుండా రాష్ట్ర స్థాయిలో నాయకులు ఎటువంటి నిర్ణయాలు తీసుకోవడానికి ఒక పట్టాన అనుమతి లభించదు కానీ పార్టీ విజయం కోసం అంకితభావం చిత్తశుద్ధితో పనిచేసిన వైఎస్ రాజశేఖరరెడ్డి వంటి నాయకులకు ఢిల్లీ అధిష్టానం పూర్తి స్థాయిలో వెసులుబాటు యిచ్చి ప్రోత్సహించిన విషయం తెలిసిన వారు ప్రస్తుతం సిఎం రేవంత్ రెడ్డి ఆ స్థాయిలో ఢిల్లీ అధిష్టానం, రాష్ట్రంలోని పార్టీ శ్రేణుల మన్ననలు స్వంతం చేసుకున్నారు. 2024 లోక్‌సభ ఎన్నికల సందడి మొదలైన క్రమంలో. వివిధ నియోజకవర్గాల నుంచి టికెట్ ఆశిస్తున్న ఆశావహులు తమ ప్రయత్నాలకు మెరుగులు పెట్టుకుండగా మరికొంత మంది ఏళ్ళ తరబడి నిరుపేదలకు సహాయ సహకారాలు తమ స్వంత ఖర్చులతో ఏర్పాటు చేస్తూ అభిమానుల హృదయాలను గెలుచుకుంటున్నారు. ఇటువంటి సేవాతత్పరుల వివరాలను సహజంగా పార్టీలే సేకరించి ఒక అంచనాకు రావడం జరుగుతుంది. అలా 2007లో ఏర్పడిన జహీరాబాద్ లోక్‌సభ నియోజకవర్గం టికెట్ ఏ పార్టీ తరఫున ఎవరు ఆశిస్తున్నారు? ఎవరికి దక్కబోతుందనే కీలకాంశం చుట్టూ జరుగుతున్న చర్చల ప్రభావం నియోజకవర్గం స్థాయిలో మొదలై అమెరికా వరకూ విస్తరించడం వెనుక ఒక నిస్వార్థ సేవా తత్పరుని శ్రమ కృషి దాగివుంది. మాజీ ఎంపిపి సిద్ధంరెడ్డి.నారాయణ రెడ్డి ఏకైక తనయుడు, ఎన్నారై డా. ఎస్ ఉజ్వల్ రెడ్డి రెండు దశాబ్దాల క్రితం అమెరికాలో డాక్టర్ గా స్థిరపడిన తరువాత, పుట్టిన గడ్డకు ఏదైనా చేయాలనే తలంపుతో సేవా కార్యక్రమాలు మొదలు పెట్టారు. ముందుగా వేసవి సమయంలో స్థానికులు తాగునీటికై పడే ఇబ్బందులు గుర్తు తెచ్చుకొని స్వగ్రామమైన చిరాగ్ పల్లిలో వాటర్ ట్యాంకర్ ఏర్పాటు చేశారు. అదేవిధంగా మండల పరిధిలో చలివేంద్రాల ద్వారా త్రాగునీరు, మజ్జిగ లస్సీ వంటి పానీయాలను దాహార్తుల కొరకు అందుబాటులో వుంచారు. ఆ విధంగా పాఠశాలల్లో కంప్యూటర్లు అందజేసి విద్యార్థులకు కంప్యూటర్ పై అవగాహన కల్పించి శిక్షణ యిప్పించడానికి స్వంత నిధుల నుండి శిక్షకులను ఏర్పాటు చేశారు. ఒక డాక్టర్ గా కోవిడ్ నాటి పరిస్థితులు, ఇక్కడ స్థితిగతులు తెలిసిన వ్యక్తిగా అనేకమందికి ఆక్సిజన్ కాన్సెంటేటర్స్ అందజేసినారు. ఇలా తాను చేయగలిగిన ప్రతీ కార్యక్రమాన్ని స్వంతగడ్డపై అందజేయడానికి ఆయన ఏ రకంగానూ వెనకడుగు వేయలేదు.కొన్ని గ్రామాలకు సౌర విద్యుత్ కూడా అందజేయడం ద్వారా ప్రభుత్వాలు చేయలేని పనులు కూడా డా.ఉజ్వల్ రెడ్డి చేసి చూపించారు. ఆ విధంగా జహీరాబాద్ మండలానికి చెందిన ఈయనకే కాంగ్రెస్ పార్టీ లోక్‌సభ టికెట్ వరించనుందనే విషయం పూర్తి ప్రచారంలో వుంది. ఈ విషయమై ఆయన వల్ల లబ్ధిపొందిన వారు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఒకవేళ డా.ఉజ్వల్ రెడ్డికి కాంగ్రెస్ పార్టీ టికెట్ కేటాయించే పక్షంలో అత్యంత మెజారిటీతో ఆయనను గెలిపించుకుంటామని ఆయన అభిమానులు కాంగ్రెస్ శ్రేణులు కూడా సంసిద్ధత వ్యక్తం చేస్తున్నారు. 2019లో జరిగిన ఎన్నికలలో జహీరాబాద్ లోక్‌సభ స్థానం నుండి అభ్యర్థి బిబి పాటిల్, తన సమీప కాంగ్రెస్ ప్రత్యర్థిపై విజయం సాధించారు. అదీ కేవలం ఆరువేల మెజారిటీతో మాత్రమే. ప్రస్తుతం రాష్ట్రంలో వీస్తున్నది కాంగ్రెస్ గాలి, యిటువంటి సమయంలో సరైన అభ్యర్థితో ముందుకెళ్ళడం ద్వారా కాంగ్రెస్ గెలుపు సునాయాసం అవుతుందనేది ప్రజల విశ్వాసం. ఇక బంధువర్గం పరంగా చూసుకుంటే పార్టీల కతీతంగా ఆందోల్ నర్సాపురం అసెంబ్లీ సెగ్మెంట్లలో విస్తృతంగా వున్న రెడ్డి సామాజిక వర్గం అండదండలు ఈ డాక్టర్ బాబుకు దండిగా వుండటం ఆయన గెలుపుకు తోడయ్యే మరో అంశం. ప్రస్తుతం బంతి సిఎం రేవంత్ రెడ్డి కోర్టులో వుంది. నియోజకవర్గంలో పటిష్టమైన అభ్యర్థిగా అన్ని కోణాలలో డా.ప్రజ్వల్ రెడ్డి పూర్తి సంసిద్ధతతో వున్నారు. ఇప్పటికే సిఎం రేవంత్ రెడ్డి టేబుల్ పై డా.ప్రజ్వల్ రెడ్డి ప్రొఫైల్ సిద్ధంగా ఉంది. ఇంక రాష్ట్ర నాయకత్వం పచ్చ జెండా ఊపడమే తరువాయి, నియోజకవర్గం నుండి ఘన విజయం సాధించడానికి డా.ఉజ్వల్ రెడ్డి రె"ఢీ".అవుతున్నారు....

## ఆరోగ్యం బాగుంటేనే సంపద ఉన్నట్టు

**జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ సుదర్శనం**



టైమ్స్ అఫ్ వార్త – నిజామాబాద్ సిటీ

సెక్స్ వర్కర్లు వారి ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆరోగ్యం బాగుంటేనే అన్ని సంపదలు ఉన్నట్లే అని జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ సుదర్శన్ సూచించారు. స్నేహ సొసైటీ ఫర్ రూల్స్ రూరల్ రీకన్స్ట్రక్షన్ ఆధ్వర్యంలో న్యూ హౌసింగ్ బోర్డ్ కాలనీలో గల శ్రీ సాయి కన్వెన్షన్ హాల్లో నిర్వహించిన రాజా రాజేశ్వరి మహిళా సంఘం వార్షిక సర్వ సభ్య సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సెక్స్ వర్కర్లు క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని, అవసరమైతే ప్రభుత్వ ఆరోగ్య శాఖ ద్వారా ఉచిత ఆరోగ్య సేవలు పొందవచ్చు అన్నారు. స్నేహ సొసైటీ మహిళ సెక్స్ వర్కర్లకు ఎన్నో సేవలు అందిస్తుందని వారిని ప్రత్యేకంగా అభినందించారు. జిల్లాలో నలుగురు మహిళా సెక్స్ వర్కర్లకు ప్రభుత్వం ద్వారా ఔట్సోర్సింగ్ ఉద్యోగాలు అందించామని తెలిపారు. అదేవిధంగా భవిష్యత్తులో వారికి ఆరోగ్య శాఖ ద్వారా అవుట్సోర్సింగ్ ఉద్యోగాలు కల్పిస్తామన్నారు. అనంతరం ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన స్నేహ సొసైటీ కార్యదర్శి సూరి సిద్దయ్య మాట్లాడుతూ స్నేహ సొసైటీ నిజామాబాద్ జిల్లా స్నేహ టార్గెట్టేడ్ ఇంటర్వెన్షన్, హెచ్ఐవి కార్యక్రమాన్ని నిర్వహిస్తూ మహిళా సెక్స్ వర్కర్ల ఆర్థిక అభ్యున్నతికి, వారి హక్కుల పరిరక్షణకు కమ్యూనిటీ బేస్డ్ ఆర్గనైజేషన్ ఏర్పాటు చేసిందని తెలిపారు. ఇందులో మహిళా సెక్స్ వర్కర్లకు సభ్యత్వాన్ని ఇచ్చి వారికి ఆర్థికంగా దోహదం చేస్తుందన్నారు. ఇందులో భాగంగా సెక్స్ వర్కర్ల నూతన కమిటీని ఎన్నుకున్నారు. సుమారు 400 మంది సెక్స్ వర్కర్లు పాల్గొని వారి సిబిఓ కి కొత్త కమిటీని ఎన్నుకున్నారు. ఈ కమిటీలో అధ్యక్షుడు, ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి, కోశాధికారి, సహాయ కార్యదర్శితో పాటు నలుగురు కార్యవర్గ సభ్యులు ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో డిపిఎం సుధాకర్, వీరేశం, మోయిస్ అహ్మద్, నాగరాజ్, సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన కమిటీని పూలమాలతో సత్కరించి అభినందించారు.

## ఆదర్శ దంపతుల కల నిజమైన వేళ...

**పేదలకు ఉచిత వైద్యం అందిస్తా డాక్టర్ స్పందన**

టైమ్స్ ఆఫ్ వార్త – కామారెడ్డి ప్రతినిధి





వారిది, కులాంతర " ఆదర్శ వివాహం "వారి పిల్లలను ఉన్నత చదువులు చదివించాలని, పేదలకు నిస్వార్థ సేవ చేస్తూనే వారి పిల్లలను చదివించారు. ఉద్యమ బాటలో పరిచయమైన సబితను, బీబీపేట సంతలో అదర్శ వివాహం చేసుకున్నారు సిరిగాద సిద్ధ రాములు. ఇద్దరు ఉద్యమకారులు కావడంతో వారి దాంపత్య జీవితంలో ఎలాంటి గొడవలు లేకుండా సాగింది. చిన్న కూతురు స్పందనను బి.హెచ్. యం.యస్. డాక్టర్ చదివించాలని లక్ష్యంతో ఎంతో కష్టపడి చదివించారు. స్పందన తల్లి తండ్రి ల కష్టాన్ని వృధా కానివ్వలేదు డాక్టర్ పట్టా సాధించింది. వారిది, కామారెడ్డి జిల్లాలోని బీబీపేట మండలం మల్కాపూర్, గ్రామంలో బీడీ కార్మిక కుటుంబమైనప్పటికీ,సిరిగాద సబిత, సిద్ధ రాములు చదువుకునే రోజుల నుంచే, పేద విద్యార్థులకు, నిరు పేదలకు న్యాయం చేసేందుకు ఉద్యమాల బాట పట్టారు. ఎంతో మంది కి, ఆదర్శ పెళ్ళి ల్లు చేశారు. ఎంతో మంది పేదలకు ఉచిత చదువులు, ఉచిత వైద్యం చేయించారు. తల్లిదండ్రుల అభ్యుదయ, సామాజిక ఉద్యమ ఆలోచనలకు తగ్గట్టుగానే పిల్లలు చదువుకున్నారు. స్పందన డాక్టర్ కావడంతో కూతురితో ఉచిత వైద్య చేయించాలని ఆలోచనతో ముందుకు వెళుతున్నట్లు వారు తెలిపారు.పేదలకు వైద్య సౌకర్యం అందలేక ఎంతో మంది పేదలు చనిపోతున్నారు. నన్ను చదివించిన తల్లి తండ్రులకు కృతజ్ఞతలు డాక్టర్ స్పందన తెలిపారు.

## డేంజర్ బెల్స్

**ఒక్క రోజే 841 కొత్త కేసులు నమోదు**

**కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ సమాచారం**

**841 కొత్త కేసులు నమోదు**

**4309కి చేరిన యాక్టివ్ కేసులు : కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ సమాచారం**

న్యూఢిల్లీ : భారత్‌లో కరోనా మహమ్మారి కేసులు పెరుగుతున్నాయి. కొత్తగా 841 కేసులు నమోదయ్యాయి. గత 227 రోజుల్లో ఇవే అత్యధిక కేసులు కావటం గమనార్హం. దీంతో మొత్తం కరోనా యాక్టివ్ కేసుల సంఖ్య 4309కి చేరుకున్నాయి. కేరళ, కర్నాటక, బీహార్ రాష్ట్రాల నుంచి ఒక్కరు చొప్పున మరణించారు. కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ ఈ విషయాన్ని వెల్లడించింది. భారత్‌లో చివరగా ఈ ఏడాది మే 19న 865 కరోనా కేసులు నమోదయ్యాయి. కొత్త వేరియంట్, శీతాకాలపు వాతావరణ పరిస్థితుల కారణంగా కేసులు తీవ్రమవుతున్నాయని కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ తెలిపింది.

## విద్యారంగ సమస్యలపై ఎస్ఎఫ్ఐ సమరశీల పోరాటం

**ఎస్ఎఫ్ఐ 54వ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో**

**హాస్టల్ కమిటీ కార్యదర్శి బాబురావు**



టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ

ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం సమరశీల పోరాటాలు నిర్వహించిందని ఎస్ఎఫ్ఐ హాస్టల్ కమిటీ కార్యదర్శి బాబురావు అన్నారు. న్యల్కల్ స్కూల్ హాస్టల్ కమిటీ ఆధ్వర్యంలో ఎస్ఎఫ్ఐ 54వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ హాస్టల్ కమిటీ కార్యదర్శి బాబు రావు మాట్లాడుతూ భారతదేశంలో విద్యార్థి సంఘం ఎస్ఎఫ్ఐ గత 54 సంవత్సరాలుగా నిరంతరం విద్యారంగ సమస్యల పైన సమరశీల పోరాటాలు నిర్వహించిందని అని అన్నారు. అదేవిధంగా ఎస్ఎఫ్ఐ 1970 డిసెంబర్ 30,31 తేదీలలో కేరళ రాష్ట్ర రాజధాని త్రివేంద్ర నగరంలో ఏర్పడి స్వాతంత్రం, ప్రజాస్వామ్యం, సోషలిజమైన లక్ష్యాలతో భగత్ సింగ్, సావిత్రి భాయి పూలే, అంబేద్కర్ లాంటి అనేకమంది స్వతంత్ర సమరయోధుల వారసత్వాన్ని పుణికి పుచ్చుకొని నిరంతరం విద్యారంగ సమస్యల పైన పోరాటం చేస్తుందని, అధ్యయనం – పోరాటం నినాదాలు ఎంచుకొని నాటి నుంచి నేటి వరకు విద్యారంగ సమస్యలపై అలుపెరగని పోరాటాలు చేసిందన్నారు. దేశంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యనంతా కూడా ప్రైవేటీకరణ, కార్పొరేట్కరణ, కాషాయకరణ చేస్తుందని, పేదలకు విద్య అందని ద్రాక్ష లాగా తయారుచేసిందని ఆయన అన్నారు. విద్యా, ఉపాధి ఉద్యోగ అవకాశాల కోసం ఎస్ఎఫ్ఐ చేసే సమస్యల పోరాటాలకు సిద్ధం కావాలని ఆయన ఈ సందర్భంగా విద్యార్థి లోకానికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ హాస్టల్ కమిటీ సభ్యులు వంశీ, రోహిత్, వర్ధరజ్, సజాన్, గోవర్ధన్, రామ్ సింగ్, హాస్టల్ విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన కార్యక్రమంలో రేషన్ కార్డుల జారీకి ప్రథమ ప్రాధాన్యం ఇవ్వాలి

**అర్హులందరికీ లబ్ధి చేకూర్చాలి ప్రజాపంథా డిమాండ్**




టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ

రాష్ట్ర ప్రభుత్వం ఐదు గ్యారెంటీల అమలు కోసం చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమానికి సంబంధించి సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా నగర కమిటీ ఆధ్వర్యంలో శ్రామిక భవన్, కోటగల్లిలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజాపంథా నగర కార్యదర్శి ఎం. సుధాకర్ మాట్లాడుతూ...రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమాన్ని స్వాగతిస్తున్నామన్నారు. ప్రజా పాలన కార్యక్రమంలో దరఖాస్తు చేసుకున్న అర్హులందరికీ ప్రభుత్వం హామీఇచ్చిన సంక్షేమ పథకాలు అమలు చేయాలన్నారు. అర్హులైన వారికి రేషన్ కార్డులను యుద్ధ ప్రాతిపదికన అందజేయాలన్నారు. గత పదేళ్లుగా కేసీఆర్ సర్కారు రేషన్ కార్డులు ఇవ్వకుండా తాత్సారం చేసిందన్నారు. ఈ పదేళ్ల కాలంలో ఎంతోమందికి పెళ్లిళ్లై పిల్లలు కలిగారని, ఉమ్మడి కుటుంబాల నుంచి విడిగా బతుకుతున్నారన్నారు. వీరందరూ రేషన్ కార్డులు లేక సంక్షేమ పథకాలకు దూరమవుతున్నారన్నారు. అదేవిధంగా ప్రజా పాలన దరఖాస్తు ఫారాలు డిమాండ్ మేరకు అందుబాటులో లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. అవసరం మేరకు దరఖాస్తు ఫారాలను అందుబాటులో ఉంచాలన్నారు. ప్రభుత్వ అధికారులు పైరవీలకు తావులేకుండా అర్హులను గుర్తించి, సంక్షేమ పథకాలు అందించాలన్నారు. క్షేత్రస్థాయిలో వస్తున్న సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పి ఓ డబ్ల్యు జిల్లా ప్రధాన కార్యదర్శి కే. సంధ్యారాణి, పి డి ఎస్ యు జిల్లా ప్రధాన కార్యదర్శి కే. గణేష్, పి వై ఎల్ నాయకులు మారుతి గౌడ్, ఐఎఫ్టియు జిల్లా నాయకులు టి. విఠల్, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## కామారెడ్డి జిల్లా విద్యార్థులకూ నూతన సంవత్సర శుభాకాంక్షలు

**విద్యార్థి సంఘాం నాయకులు జిల్లా అధ్యక్షులు మావురం శ్రీకాంత్.....**

టైమ్స్ ఆఫ్ వార్తు బాన్సువాడ:



కామారెడ్డి జిల్లా విద్యార్థులకూ 2023 సంవత్సరనికి వీడ్కోలు పలుకుతూ 2024 నూతన సంవత్సరానికి స్వాగతిస్తూనమని విద్యార్థి సంఘాం నాయకులు జిల్లా అధ్యక్షులు మావురం శ్రీకాంత్ కామారెడ్డి జిల్లా విద్యార్థులకూ నూతన సంవత్సరా శుభాకాంక్షలు ఆయన ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సంవత్సరం పడిన బాధలు, కష్టాలు, నష్టాలు పూర్తిగా తొలగిపోయి రేపటి నుంచి నూతన సంవత్సరం అందరి ఇళ్లలో సుఖ,సంతోష,ఐశ్వర్య , ఆరోగ్యాలతో,అన్నందోస్తావాళ్ళుకొత్త జీవితాన్ని నింపే విధంగాచూడాలంటూ, కరోనా, ఓమిక్రాన్ ల బారిన పడకుండా చూడాలంటూ ఆయన భగవంతుని ప్రార్థించారు. దేశానికి వెన్నుముక అయినా అన్నదాతల కుటుంబాలు ఆయురారోగ్యాలతో,సిరి సంపాదలతో, ధాన్య దాన రాశులతో నిండుగా ఉండాలని అయన ఆకాశ్నించారు. ఈ నూతన సంవత్సరంలో ఎవరికీ ఎలాంటి ఆపదలు రాకుండా ఆ భగవంతుడు ఎల్లవేళలా అండగా ఉండాలంటూ అయన ఈ సందర్భంగా భగవంతుడుని ప్రార్థించారు.

## జిల్లా ప్రజలు నూతన సంవత్సరం లో సుఖశాంతులతో రాణించాలి



టైమ్స్ ఆఫ్ వార్త – కామారెడ్డి ప్రతినిధి

జిల్లా ప్రజలు అన్ని రంగాలలో రాణించి, సుఖసంతోషాలతో విలసిల్లాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. 2024 ఆంగ్ల నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని కలెక్టర్ జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఏడాదంతా ప్రతి ఒక్కరికి శుభాలను చేకూర్చాలని, ప్రతి కుటుంబంలో ఆనందం వెల్లివిరియాలని ఆకాంక్షించారు.జిల్లా ప్రజలందరు ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో ఉండాలని అభి లాషించారు. కొత్త ఏడాదిలో సరికొత్త ఆలోచనలు, ఆశయాలు, ఆకాంక్షలతో ముందుకు సాగాలన్నారు. గత అనుభవాలను మననం చేసుకుంటూ నూతన సంవత్సరంలో మరింత పట్టుదల, అవిరళ కృషితో విజయాలను కైవసం చేసుకోవాలని ఆకాంక్షించారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలులో రెట్టించిన ఉత్సాహంతో పనిచేస్తూ జిల్లాను ప్రగతి పథాన పయనింపజేసేందుకు కలిసికట్టుగా కృషి చేద్దామని పిలుపునిచ్చారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
సోమవారం,
01-01-2024


# మీ పిల్లల దృష్టిలో విలన్ గా కాదు హీరోగా ఉండండి

**సమాజంలో తలెత్తి తిరగలేని దుస్థితి మీ కుటుంబ సభ్యులకు ఏర్పడుతుంది**

**రౌడీ షీటర్లకు దిశా నిర్దేశం చేసిన రాచకొండ సిపి జి.సుధీర్ బాబు**

టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:



గతంలో నేరాలకు పాల్పడిన వారు తమ నేర చరిత్రకు ముగింపు పలికి సత్ప్రవర్తనతో మెలుగుతూ సమాజంలో గుర్తింపు పొందాలని రాచకొండ సిపి జి.సుధీర్ బాబు రౌడీ షీటర్లకు దిశా నిర్దేశం చేశారు.నేర చరిత్ర కలిగిన రౌడీ షీటర్లలో మార్పు తీసుకురావడమే లక్ష్యంగా సిపి జి.సుధీర్ బాబు ఎల్బీనగర్ లోని సీపీ క్యాంప్ ఆఫీసులో రౌడీషీటర్లకు ఆదివారం కౌన్సిలింగ్ సదస్సును నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపి రౌడీషీటర్లను ఉద్దేశించి మాట్లాడుతూ గతంలో నేరాలకు పాల్పడిన వారు నేరములు వీడి ప్రస్తుత సమాజంతో నవజీవనాన్ని గడుపుతూ హుందాగా జీవించాల్సిన అవసరం ఉందన్నారు.నేరస్తులు క్షణికావేశంలో నేరాలు చేసినా సరే తప్పు చేయని వారి కుటుంబం కూడా దాని వల్ల ఎన్నో ఇబ్బందులు ఎదుర్కోవలసి వస్తుందన్నారు. కౌన్సిలింగ్ కు హాజరైన రౌడీ షీటర్స్ తన పిల్లల భవిష్యత్ ను దృష్టిలో పెట్టుకొని మార్పు తెచ్చుకోవాలని,రౌడీ షీటర్ అనే ఓ పదం తమ బిడ్డల భవిష్యత్ కూడా నాశనం చేస్తుందని గుర్తు చేశారు.రౌడీ షీట్ ఉన్నవారు న్యూ ఇయర్ సందర్భంగా తమ పాత జీవితానికి స్వస్తి పలకాలన్నారు. తమలో మార్పు తెచ్చుకొని నేరప్రవృత్తిని మార్చుకుని సమాజంలో కలవాలని, సాధారణ పౌరుల్లాగా నూతన జీవితం ప్రారంభించాలని సూచించారు.పిల్లలు తమ తల్లిదండ్రులను చూసి ఎదుగుతారని అందుకని రౌడీషీటర్లు నేరప్రవృత్తిని వదలి పిల్లలు మంచిగా ఎదగేలా హుందాగా జీవించేలా భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చేరుకునేలా బాధ్యత తీసుకోవాలన్నారు.డాక్టర్ బిడ్డలు డాక్టర్ అవుతున్నారని, పోలీస్ ఆఫీసర్ పిల్లలు పోలీస్ ఆఫీసర్ లు అవుతున్నారని,రౌడీ షీటర్స్ పిల్లలు తమ తల్లిదండ్రులను అనుసరిస్తే నేరస్తులుగా తయారు అవుతారని పేర్కొన్నారు.నేర ప్రవృత్తిని మార్చుకోవడానికి ఒక మంచి అవకాశం ఇస్తున్నామని,మార్పు రాకపోతే కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు. రౌడీ షీటర్ ఉన్న ప్రతీ ఒక్కరిపై ప్రత్యేక బృందాల ద్వారా ప్రత్యేక నిఘా ఉంటుందని, చట్ట వ్యతిరేక పనులు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. భూ కబ్జాలు ప్రజలను భయపెట్టడం ఆస్తుల ధ్వంసం వంటి చట్ట విరుద్ధ పనులకు పాల్పడే వారిపై ఉక్కు పాదం మోపుతామని హెచ్చరించారు. మార్పు కోసం ప్రయత్నించే వారికి సమాజ సేవ చేసే అవకాశం కూడా కల్పిస్తామని,పోలీసులు రౌడీ షీటర్ల నుండి కోరుకునేది మార్పు మాత్రమే అని మీ చుట్టు జరిగే నేరాలపై సమాచారం అందించి మాకు సహకరించే వారికి మార్పు వచ్చిన వారికి పాజిటివ్ షీట్ ఓపెన్ చేస్తామని హామీ ఇచ్చారు.రౌడీ షీట్ రికార్డ్ లో వారు చేసే మంచి పని కూడా నమోదు చేస్తామని మార్పు పూర్తిగా వస్తే రౌడీ షీట్ తొలగించేందుకు కూడా అవకాశం ఉందని తెలిపారు. గతాన్ని మరచిపోయి మారిన మనసుతో ముందడుగు వేయాలని అందులో వారి కుటుంబ పాత్ర చాలా ముఖ్యమని పేర్కొన్నారు.జైలులో గడిపే వారికంటే నేరాలకు పాల్పడకుండా సమాజంలో మంచి పౌరులుగా ఉండే వారికి కుటుంబంతో సంతోషంగా గడిపే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.ఈ సదస్సుకు హాజరైన రౌడీ షీటర్లు పోలీస్ శాఖ వారు తమలో మార్పు కోసం ఏర్పాటు చేసిన కార్యక్రమం పై తమ సంతోషాన్ని వ్యక్తం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎల్బీనగర్ డిసిపి సాయి శ్రీ, మల్కాజ్ గిరి డిసిపి జానకి ధారావత్, యాదాద్రి డీసీపీ రాజేష్ చంద్ర, ఎస్ఓటి డీసీపీ -1 గిరిధర్ రావుల, మహేశ్వరం డీసీపీ శ్రీనివాస్,ఎస్ఓటి డిసిపి మురళీధర్ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర పథకాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి

**కేంద్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి**

**ప్రోగ్రాం నోడల్ అధికారి ప్రసాద్, సిసి గోలి కొమురయ్య**

టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్ జిల్లా ప్రతినిధి:



కేంద్ర ప్రభుత్వం గ్రామీణ రైతు, మహిళా, ప్రజా సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేయడం జరుగుతుందని కేంద్ర పథకాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం వికాస్ భారత్ సంకల్ప యాత్ర చేపట్టడం జరిగిందని నోడల్ అధికారి ఏపీజీవీబీ బ్యాంక్ ఫీల్డ్ ఆఫీసర్ డిఆర్డిఏ సెర్ప్ కమ్యూనిటీ కోఆర్డినేటర్ గోలి కొమురయ్యలు అన్నారు. ఆదివారం మండలంలోని నల్లబెల్లి, చంద్రుతండా గ్రామాల్లో ఆయా గ్రామాల గ్రామపంచాయతీల ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వారు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. దేశ ప్రజల సంక్షేమం కోసం ప్రధాని నరేంద్ర మోడీ జీవనజ్యోతి జీవన సురక్ష, జీవన్ సుకన్య పథకాలతో పాటు ఉజ్వల అటల్ పెన్షన్ యోజన పిఎం ఈజిపి, పీఎం ఎఫ్ఎంఈ, ఉజ్వల మొదలగు రాయితీ రుణాలను ప్రవేశపెట్టి అమలు చేయడం జరుగుతుందని ఈ అవకాశాలను గ్రామీణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. బ్యాంకుల ద్వారా పొందిన వివిధ రకాల రుణాలను సకాలంలో నిర్ణీత గడువులోపు చెల్లించినట్లయితే కేంద్ర ప్రభుత్వం ఎన్ఆర్ఎల్ఎం ద్వారా కల్పించిన రాయితీని పొందవచ్చు అని సూచించారు. పీఎం ఎఫ్ఎంఈ, పీఎంఈజీపి పథకాల ద్వారా ఉత్పత్తుల తయారీ, సర్వీస్ రంగాలలో రుణాలు పొందిన వారికి 35 శాతం రాయితీ లభిస్తుందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేస్తున్న ప్రతి పథకాన్ని గ్రామీణ ప్రజలు అవగాహన పెంపొందించుకొని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ కమ్యూనిటీ కోఆర్డినేటర్ గోలి కొమురయ్య,వివిధ పార్టీల ప్రజాప్రతినిధులు ముత్యం సంపత్, దోమకొండ శ్రీనివాస్,మల్యాల భద్రయ్య,ఎండి జాఫర్,సురేష్,పంచాయతీ కార్యదర్శి అజిత్, పోస్ట్మాస్టర్, ఏఎన్ఎం,అంగన్వాడి ఆశ కార్యకర్తలు బిర్రు అన్నపూర్ణ,శారద, బిర్రు పూలమ్మ, రజిత,ప్రేమలత, వివో ఏలు కొండేటి సుమన్,గ్రామ ప్రముఖులు ఢిల్లీ సంపత్, బస్వాచారి, బొల్లెపల్లి కుమారస్వామి, గ్రామస్తులు, గ్రామ పంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

**ఆర్ పి ఐ పార్టీ కామారెడ్డి జిల్లా అధ్యక్షులు ఎండి ఆరిఫ్ బాబా**

టైమ్స్ ఆఫ్ వార్త - కామారెడ్డి ప్రతినిధి



కామారెడ్డి నియోజక వర్గం, జిల్లా ప్రజలకు ఆర్ పి ఐ పార్టీ కామారెడ్డి జిల్లా అధ్యక్షులు ఎండి ఆరిఫ్ బాబా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కామారెడ్డి జిల్లా ప్రజలు ఆయురారోగ్యాలతో ఉండాలని, సుఖ సంతోషాలతో విర జిల్లాలని, దేవున్ని కోరుకుంటున్నానని ఎండి ఆరిఫ్ బాబా తెలిపారు.

# ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందే విధంగా చూడాలి...

**రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబును కలిసిన బండి రమేష్**

**ప్రజల మధ్యలో ఉండి ప్రజాసేవ చేయండి మంత్రి శ్రీధర్ బాబు**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్పల్లి



ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందే విధంగా చూడాలని రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. ఆదివారం కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా ఇన్చార్జి మంత్రి దుర్ల శ్రీధర్ బాబును కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలను దాదాపుగా 200 మందితో మర్యాదపూర్వకంగా రాష్ట్ర సచివాలయంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. మంత్రి శ్రీధర్ బాబుకు పుష్పగుచ్చం శాలువ లతో సత్కరించారు. మంత్రి వారికి ఆప్యాయంగా పలకరించి అభినందనలు తెలిపారు. పార్టీనీ మరింత అభివృద్ధి కోసం ప్రతి నాయకులు కార్యకర్తలు శక్తివంతన లేకుండా కృషిచేయాలన్నారు. మంత్రిని కలిసిన వారిలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నేతి శ్యాంసుందర్, పి నాగిరెడ్డి సతీష్ రెడ్డి యాదగిరి నాగరాజు తూము వేణు తూము సంతోష్ , సయ్యద్ బాబు, కుక్కల రమేష్ ,ప్రవీణ్ కృష్ణ, రాజ్ పుత్, మధు గౌడ్, మేకల రమేష్ ,సతీష్ గౌడ్, పల్లపు వేణు, నరసింహ యాదవ్ , గంధం రాజు ,మల్లికార్జున యాదవ్, పుష్ప రెడ్డి, రజిత రమాదేవి, రమాదేవి ,జ్యోతి, మారుతి, జోజమ్మ ,భారతమ్మ, విజయ లక్ష్మి ,కృష్ణవేణి, కుసురు, అంజద్ , మోహిజ్, జాంగిర్, పలువురు నేతలు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ సుఖ సంతోషాలతో ఉండాలి

**సిఎం రేవంత్ రెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన రాజేంద్రనగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ జాయింట్ సెక్రటరీ కోరని రాజ్ కుమార్**

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్



ఇటీవల అసెంబ్లీ ఎన్నికలలో తెలంగాణ రాష్ట్రములో ఘన విజయం సాధించిన సిఎం రేవంత్ రెడ్డి సారధ్యంలోని కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా ఒక్కో పథకాన్ని అమలు చేసుకుంటూ రావడం పార్టీ చిత్తశుద్ధికి, సిఎం అంకితభావానికి నిదర్శనమని రాజేంద్రనగర్ డివి జన్ కాంగ్రెస్ పార్టీ జాయింట్ సెక్రటరీ కోరని రాజ్ కుమార్ కొనియాడారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందన్న అసలైన సంతోషం ప్రజల్లో ప్రస్ఫుటంగా యిప్పుడే కనిపిస్తుందని ప్రశంసించారు. దొరల పాలనకు బదులుగా ప్రజాపాలన కొసాగిస్తున్న సిఎం రేవంత్ రెడ్డికి ప్రజలంతా బ్రహ్మరథం పట్టడమే దీనికి సూచనగా కోరని రాజ్ కుమార్ పేర్కొన్నారు. నూతన సంవత్సరం సందర్భంగా సిఎం రేవంత్ రెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. తన ఐదేళ్ళ పదవీ కాలంలో సిఎం రేవంత్ రెడ్డి ప్రజలకు మరింత చేరువ కావాలని, ప్రజావసరాలను గుర్తెరిగి గొప్ప నాయకుడిగా రాష్ట్ర ప్రజల మనస్సుల్లో నిలిచి పోవాలని రాజ్ కుమార్ ఆకాంక్షను వ్యక్తం చేశారు. అదేవిధంగా తెలంగాణా రాష్ట్రంలో ప్రతి ఒక్కరూ సుఖ సంతోషాలతో వుండాలని ఆశాభావం వ్యక్తం చేశారు..

# సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు

టైమ్స్ ఆఫ్ వార్త-మందమర్రి:



రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు ఆదివారం హైదరాబాద్ లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి పుష్పగుచ్చం అందించి, శాలువాతో ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు దుర్గం నరేష్ నేత, నల్లాల క్రాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నయా జోష్ తో 'చే'యూతనిస్తాం..!

**- కొత్త ఏడాదిలో అర్హులందరికీ ఆరు గ్యారంటీలు**

**తెలంగాణ ప్రజలందరికీ 2024 నూతన సంవత్సర శుభాకాంక్షలు**

**- రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి**

టైమ్స్ అఫ్ వార్త - ఖమ్మం



తెలంగాణలోని ప్రతి మహిళా మహాలక్ష్మిగా ఉండాలని .రైతన్న లందరికీ భరోసా ఇవ్వాలని... గృహాలన్నీ'జ్యోతి'తో వెలగాలని. ప్రతీ కుటుంబానికి సొంతింటి కల నెంˊవేరాలని... అంతర్జాతీయ స్థాయిలో విద్యారంగం వికˊసించాలని. ఆరోగ్య ధీమా దక్కాలని, వృద్ధులు, వికలాంగులు, వితంతువులందరికీ 'చే'యూత నివ్వాలనే సంకల్పంతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఆరు గ్యారంటీలు నయా జోష్ తో అర్హులదరిచేర్చేందుకు సిద్ధంగా ఉన్నామని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ ప్రజలందరికీ 2024 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆది వారం ఓ ప్రకటన విడుదల చేశారు.అర్హులెవరూ ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగే పని లేకుండా పథకాలన్నీ వారి చెంతకే చేరేలా పారదర్శక పాలనను అందిస్తామని హామీ ఇచ్చారు.నూతన ఏడాదిలో ప్రతీఒక్కరి మోములో చిరునవ్వు చూడాలనేదే కాంగ్రెస్ లక్ష్యమన్నారు.

# అయ్యప్ప స్వామి రుషి తుల్య మహోత్సవంలో పాల్గొన్న బాన్సువాడ గురుస్వాములు..



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

నిజామాబాద్ లో వున్న బాన్సువాడ స్వామి గాలిపూర్ క్రిష్ణా రెడ్డి 18వ సారి ఋషితుల్య కార్యక్రమంలో ఆదివారం పాలుపంచుకొన్న బాన్సువాడ అయ్యప్ప గురుస్వాములు. ఈ సందర్భంగా నిత్య అన్నదాన ట్రస్ట్ కు రూపాయలు 25116/- ఆర్థిక సాయం అందించడం జరిగిందని వారు తెలిపారు. వారికి వారి కుటుంబ సభ్యుల కు అయ్యప్పస్వామి కురుణా కటాక్షం కాల్గాలని కోరారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ అయ్యప్ప వ్యవస్థాపక గురు స్వాములు బెజుగం శంకర్ గుప్తా, కొత్తకొండ భాస్కర్ తోపాటు గురుస్వాములు మామిళ్ళ రాజు, కాటి రామకృష్ణ గుప్తా, తోపాటు తదితరులు పాల్గొన్నారు.

# జెఎన్టియూ యూనివర్సిటీలో క్యాలెండర్, డైరీ విడుదల

**వైస్ ఛాన్స్ లర్ డాక్టర్ కట్టా నరసింహా రెడ్డి....**

**యూనివర్సిటీ ఉద్యోగు లందరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన వైస్ ఛాన్స్ లర్ డాక్టర్ కట్టా నరసింహా రెడ్డి....**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి




జెఎన్ టి యూ యూనివర్సిటీ లో నేడు వైస్ ఛాన్స్ లర్ డాక్టర్ కట్టా నరసింహా రెడ్డి 2024 యూనివర్సిటీ కి సంబందించిన క్యాలెండర్, యూనివర్సిటీ డైరీ ని విడుదల చేశారు.ఈ కార్యక్రమం లో రెక్టర్ డాక్టర్ గోవర్ధన్, యూనివర్సిటీ, డైరెక్టర్ ఆఫ్ అకడెమిక్ డా కె లక్ష్మణ్ రావు, క్యాంప స్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ .కే . విజయకుమార్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ జీవీ నర్సింహా రెడ్డి, పలు డిపార్ట్మెంట్ ల డైరెక్టర్లు, పి ఆర్ఓ ప్రసన్న, ఉన్నత అధికారులు యూనివర్సిటీ ఉద్యోగస్తు లు కాలేజీ ఉద్యోగస్తులు తదితరులు పాల్గొన్నారు...

# బాన్సువాడ నియోజకవర్గం ప్రజలు నూతన సంవత్సరంలో సుఖశాంతులతో రాణించాలి

**పీ.ఎస్.ఆర్. పీ.బి.ఆర్....**




టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ నియోజకవర్గం ప్రజలు అన్ని రంగాలలో రాణించి, సుఖసంతోషాలతో విలసిల్లాలని మాజీ మంత్రి, మాజీ స్పీకర్, నూతన అసెంబ్లీ సీనియర్ ఎమ్మెల్యే, బాన్సువాడ శాసనసభ్యులు పోచారం శ్రీనివాస్ రెడ్డితోపాటు నిజామాబాద్ ఉమ్మడి జిల్లాల డిసిసిబి చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి లు పేర్కొన్నారు . 2024 ఆంగ్ల నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని బాన్సువాడ నియోజకవర్గం ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఏడాదంతా ప్రతి ఒక్కరికి శుభాలను చేకూర్చాలని, ప్రతి కుటుంబంలో ఆనందం వెల్లివిరియాలని ఆకాంక్షించారు. బాన్సువాడ నియోజకవర్గం ప్రజలందరు ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో ఉండాలని అభిలాషించారు. కొత్త ఏడాదిలో సరికొత్త ఆలోచనలు, ఆశయాలు, ఆకాంక్షలతో ముందుకు సాగాలన్నారు. గత అనుభవాలను మననం చేసుకుంటూ నూతన సంవత్సరంలో మరింత పట్టుదల, అవిరళ కృషితో విజయాలను కైవసం చేసుకోవాలని ఆకాంక్షించారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలులో రెట్టించిన ఉత్సాహంతో పనిచేస్తూ బాన్సువాడ నియోజకవర్గంలో ప్రగతి పథాన పయనింపజేసేందుకు కలిసికట్టుగా కృషి చేద్దామని పేర్కొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
సోమవారం, 01-01-2024



## రోడ్డు మరమ్మత్తు పనులను పరిశీలించిన ఎమ్మెల్యే

టైమ్స్ ఆఫ్ వార్త - మంచిర్యాల జిల్లా ప్రతినిధి



మంచిర్యాల రైల్వే ఓవర్ బ్రిడ్జి పై జరుగుతున్న రోడ్డు మరమ్మత్తు పనులను మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు ఆదివారం పరిశీలించారు. అధ్వాన్నంగా ఉన్న రోడ్డుకు మరమ్మత్తు పనులు యుద్ధప్రాతిపదికన చేయాలని ఎమ్మెల్యేగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత ప్రేమ్ సాగర్ రావు సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ప్రేమ్ సాగర్ రావు మాట్లాడుతూ, వేగవంతంగా పనులు పూర్తి చేయాలని కాంట్రాక్టర్ ను ఆదేశించారు. ఆధునిక పద్ధతిలో డాంబర్ షీట్ వేయడం జరుగుతుందని అన్నారు. చెన్నై నుంచి దాదాపు 15 లక్షల రూపాయలతో డాంబర్ షీట్ తో పాటు సిబ్బందిని కూడా చెన్నై నుంచి తీసుకువచ్చినట్లు తెలిపారు. ఓవర్ బ్రిడ్జి మీద ప్రయాణం ప్రమాదకరం అనుకునే వాహన చోదకులకు సేఫ్ జర్నీ అనే విధంగా రోడ్డు పనులు చేస్తున్నట్లు వివరించారు. అలాగే సంక్రాంతి పర్వదినం నాటికి మంచిర్యాల, నస్పూర్, లక్సెట్టిపేట పురపాలక సంఘాల్లో స్వచ్ఛమైన గోదావరి తాగునీరు ప్రతి రోజు రెండు గంటల పాటు సరఫరా చేస్తామని తెలిపారు.

## అంజనీపుత్ర ఆధ్వర్యంలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు



### అంబరాన్ని అంటిన సంబరాలు

టైమ్స్ ఆఫ్ వార్త - మంచిర్యాల జిల్లా ప్రతినిధి

అంజనీ పుత్ర ఎస్టేట్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఆదివారం జిల్లాలోని జైపూర్ మండలం దుబ్బపల్లి లోని డైమండ్ సిటీ వేదికగా నూతన సంవత్సర సంబరాలు అంబరాన్నంటాయి. విద్యుత్ కాంతుల వెలుగులో, టపాసుల మోతలు హెూరులో, యువత కేరింతల నడుమ పాత సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ, నూతన సంవత్సర స్వాగత వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హ్యాపీ న్యూ ఇయర్ అంటూ కేరింతలతో యావత్ అంజనీపుత్ర సంస్థ కుటుంబ సభ్యులు, అభిమానులు వేడుకలు అపూర్వ రీతిలో, డాన్సులతో ఆనందోత్సవాలతో ఎంత ఉత్సాహంగా సంబరాలు నిర్వహించి, కొత్త ఆశలతో నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అంజనేపుత్ర సంస్థ ఛైర్మన్ గుర్రాల శ్రీధర్, మేనేజింగ్ డైరెక్టర్ పిల్లి రవి లు మాట్లాడుతూ, గత ఏడాది జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ, కొత్త సంవత్సరంలో అంతా మంచే జరగాలని, రెట్టింపు ఉత్సాహంతో మరింత ముందుకు వెళ్లాలని ఆకాంక్షించారు. అంజనీపుత్ర సంస్థ తక్కువ సమయంలో రాష్ట్ర రియల్ ఎస్టేట్ రంగంలో ఉత్తర తెలంగాణ వ్యాప్తంగా గొప్ప పేరు, ప్రఖ్యాతులు సంపాదించుకోవడం అదృష్టమని, దీనికి సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా అంజనీపుత్ర ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా సేవా కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించుకోవడంలో ప్రతి ఒక్కరి భాగస్వామ్యం మరువలేనిదని తెలిపారు. 2024 నూతన సంవత్సరంలో ప్రతి ఒక్కరూ ఆరోగ్య, ఐశ్వర్యాలతో విలాసిల్లలని కోరారు. అనంతరం చైర్మెన్ గుర్రాల శ్రీధర్ కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచిపెట్టి, అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంజనీ పుత్ర సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు, డైరెక్టర్ లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మానుకోట ఎంపీ రేసులో జాతీయ బ్యాంక్ ఉన్నతాధికారి

# బిజెపి టికెట్ కోసం ముమ్మర ప్రయత్నాలు

**పార్టీ పెద్దల నుంచి సానుకూల స్పందన.. అన్నివర్గాలతోనూ సత్సంబంధాలు**

**బిజెపి అధిష్టానం చూపు బ్యాంకు ఉద్యోగి వైపు... ఆసక్తిరేపుతున్న మహబూబాబాద్ రాజకీయం**

టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి

మహబూబాబాద్ జిల్లాలో ఓ బ్యాంకులో పనిచేస్తున్న ఉన్నతాధికారి రాజకీయంలోకి రాబోతున్నారా..? రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేసే దిశగా అడుగులు వేస్తున్నారా..? మహబూబాబాద్ పార్లమెంట్ స్థానం నుంచి బీజేపీ టికెట్ కోసం గట్టి ప్రయత్నాలు చేస్తున్నారా..? అంటే తాజాగా చోటు చేసుకుంటున్న పరిణామాలు ఔననే అంటున్నాయి. కొద్ది రోజులుగా తెరవెనుక కదలికలు రాజకీయవర్గాల్లో ఉత్కంఠ రేపుతున్నాయి. ఉన్నతవిద్యావంతుడిగా ప్రజాసేవకుడిగా ప్రజాసంఘాలతోపాటు సామాన్య ప్రజల్లోనూ గుర్తింపు బ్యాంక్ ఉన్నతాధికారి ఇటీవల పలువురు రాజకీయ ప్రముఖులను కలవడం రాజకీయంగా అత్యంత ప్రాధాన్యత సంతరించుకుంటోంది. గిరిజన రిజర్వుడ్ స్థానమైన మహబూబాబాద్ ఎంపీ స్థానం నుంచి పోటీ చేసేందుకు తెరవెనుక ఆయన రంగం సిద్ధం చేసుకుంటున్నారనే టాక్ బలంగా వినిపిస్తోంది.

### నిరుపేద కుటుంబం నుంచి..

మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ మండలంలో నిరుపేద గిరిజన కుటుంబంలో జన్మించిన ఆయన పట్టుదలతో చదువుకున్నారు. అనేక అడ్డంకులు, అవరోధాలు ఎదురైనా.. ఉన్నత విద్యావంతుడిగా ఎదిగారు. విద్యార్థి దశ నుంచే మహనీయుల స్ఫూర్తితో ముందుకు కదిలారు. ప్రస్తుతం బ్యాంకు ఉన్నతాధికారి గా కొనసాగుతూ స్వచ్ఛందంగా ప్రజాసేవలు చేస్తున్నారు. లోగడ రాజకీయంగా తన సతీమణి జడ్పిటిసి హెూదా, బీజేపీ మహిళ మూర్చాలు రాష్ట్ర నాయకులుగా మంచి గుర్తింపు ఉండడం, తాను కూడా రాజకీయ వ్యవహారాలలో అనుభవం, చరిష్మా కలిగి ఉండడం వంటివి తనకు భాజ పా మానుకోట టికెట్టు లభి స్తుందని తన అనుచరులతో చర్చించుకున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఇటు బ్యాంకు ఉద్యోగి గా వ్యాపారస్తులకు, ఉద్యోగులకు, సామాన్య ప్రజానీకానికి అందరితో కలిసి మెలిసి ఉండటం తనకు కలిసొచ్చే అవకాశం ఉ ందని , అధినాయకత్వం కూడా తన వైపే మొగ్గ చూపుతోందని పూర్తిగా విశ్వసిస్తున్నట్లు తెలు స్తుంది.





### పార్టీ పెద్దల నుంచి సానుకూల స్పందన

సామాజిక సేవలు, రాజకీయ సంబంధం ఉన్న ఉన్నతాధికారి తాజాగా వచ్చే ఎన్నికల్లో మానుకోట పార్లమెంట్ స్థానం నుంచి పోటీ చేసేందుకు గట్టి ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇటీవల హైదరాబాద్ రాష్ట్ర పెద్దలను కలువడం రాజకీయంగా అత్యంత ప్రాధాన్యత సంతరించుకుంది. అంతేగాకుండా బిజెపి పార్టీలో కేంద్ర కీలక నేతలను కూడా ఉన్నతాధికారి కలిసినట్లు అత్యంత విశ్వసనీయ సమాచారం. తనకు వచ్చే ఎన్నికల్లో ఎంపీ టికెట్ ఇవ్వాలని కోరినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో పార్టీ పెద్దల నుంచి కూడా సానుకూల స్పందన ఉన్నట్లు తెలుస్తోంది. మరోవైపు ఇటీవల జరిగిన శాసనసభ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ ఘోర పరాజయం పొందడంతో ప్రస్తుతం భాజపా, కాంగ్రెస్ మధ్యనే పోటీ ఉండబోతుం దని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ పరిణామం జరిగినట్లయితే ప్రధాన పార్టీలైన కాంగ్రెస్, బిజెపిల మధ్య పోటాపోటీ రసవత్తరంగా మారే అవకా శం ఉంటుంది. ఈ నేపథ్యంలో కేంద్రంలో బిజెపి సర్కార్ ఉండడంతో తనకు మహబూబాబాద్ పార్లమెంట్ సీటు ఖరారు అయితే నూరు శాతం విజయ అవకా శాలు తనకి ఉ ంటాయనేది ఆయన అభిప్రాయం. పూర్తి వివరా లను బిజెపి రాష్ట్ర ప్రతినిధులకు నివేదిక రూపంలో ఇచ్చినట్లు సమాచారం. ప్రస్తుతం మారిన రాజకీయ పరిణామాల దృష్ట్యా నూతన ఒరవడి సంతరించుకుంది. ఈ క్రమంలో ప్రజలు కూడా కొత్త వ్యక్తులను ఏరి కోరి ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టాలని ఆశిస్తున్నా సందర్భంలో మానుకోట టికెట్ కలిసిస్తే అనువ్యాంగా మార్పులు జరిగి బీజేపీ గెలుపొందే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు బావిస్తున్నారు.

# ఘనంగా శ్రీ అయ్యప్ప స్వామి వార్షిక పూజా మహెూత్సవం..

**అయ్యప్ప స్వామి వార్షిక ఉత్సవాల లో కూకట్ పల్లి ఐక్యతకు మారుపేరు..**

**ఉత్సవాలకు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు : రాజేశ్వర్ రావు**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

కూకట్ పల్లి వివేకానంద నగర్ శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయం 32వ వార్షిక మహెూత్సవ కార్యక్రమాలు దేవాలయ కమిటీ ఛైర్మన్, గురు స్వామి వడ్డేపల్లి రాజేశ్వర్ రావు ఆధ్వర్యంలో ఘనంగా జరుగుతున్నాయి. శనివారం నాడు లక్ష్మి గణపతి హెూమం, గోమాత పూజ, 108 కలశముల పూజ, అన్నదానం, సాయంత్రం అయ్యప్ప స్వామి వారి ఊరేగింపుతో కూకట్ పల్లి ఆధ్యాత్మికమయంగా మారింది. ఆదివారం లక్ష్మి గణపతి హెూమం, అరాట్ మహెూత్సవం, 18 కలశముల పడిపూజ కార్యక్రమం మాన్యశ్రీ అరుణ్ గురుస్వామి, యోగేశ్వర శర్మ చే వడ్డేపల్లి రాజేశ్వర్ రావు ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా వడ్డేపల్లి రాజేశ్వర్ రావు మాట్లాడుతూ.. అయ్యప్ప స్వామి వార్షిక ఉత్సవాలతో కూకట్ పల్లి ఐక్యతకు మారుపేరని మరోమారు ఋజువైందని అన్నారు. ఉత్సవాలకు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. ఎల్లవేళలా దేవాలయానికి సహాయసహకారాలు అందిస్తానని తెలిపారు. ప్రతి ఒక్కరు దైవాన్ని ఆరాధించాలని తెలిపారు. మహెూత్సవాలకు విచ్చేసిన భజన బృందాలకు, స్వాములకు, భక్తులకు కృతజ్ఞతలు తెలిపారు. సాయంత్రం భజన కార్యక్రమం, పుష్పాభిషేకం కార్యక్రమాలకు భక్తులు విచ్చేసి విజయవంతం చేయాలని అన్నారు. దేవాలయంలో అలంకరించిన పూలంకారణ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఆలయ ప్రాంగణం అయ్యప్ప స్వాముల శరణుఘోషతో మారుమ్రోగింది. అనంతరం అన్న సమారాధన నిర్వహించారు. ఈ ఉత్సవాల్లో అయ్యప్ప స్వాములు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# కళలను కాపాడాల్సిన బాధ్యత అందరిది

**జిల్లా జడ్పీ చైర్ పర్సన్ నల్లాల భాగ్యలక్ష్మి**

టైమ్స్ ఆఫ్ వార్త-మందమర్రి



కోల్ బెల్ట్ ప్రాంతంలో కళాకారులకు కొదవ లేదని, కళలను, కళాకారులను ప్రతి ఒక్కరు ప్రోత్సహించాలని, కళలను, కళాకారులను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిదని జిల్లా జడ్పీ చైర్ పర్సన్ నల్లాల భాగ్యలక్ష్మి తెలిపారు. శనివారం పట్టణంలోని సింగరేణి ఉన్నత పాఠశాల మైదానంలో క్రేజీ స్టార్స్ డాన్స్ అకాడమీ నిర్వహించిన రాష్ట్రస్థాయి పోటీలకు ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ముందుగా ఆమె జ్యోతి ప్రజ్వల చేసి, కార్యక్రమాన్ని ప్రారంభించగా, జిల్లా సాంస్కృత సమాఖ్య అధ్యక్షుడు కొమ్మెర విశ్వేశ్వర శర్మ రంగస్థలం పూజ నిర్వహించారు. అదేవిధంగా ప్రముఖ శాస్త్రీయ నృత్య శిక్షకురాలు ఎం కిరణ్మయి నటరాజ పూజా కార్యక్రమం నిర్వహించి, కార్యక్రమాన్ని ప్రారంభింపజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ, కళలను ప్రోత్సహించేందుకు తమ వంతు సహకారం ఎల్లప్పుడూ ఉ ంటుందని తెలిపారు. క్రేజి స్టార్స్ డ్యాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో గత 20 సంవత్సరాలుగా కళాకారులను ప్రోత్సహించేందుకు రాష్ట్ర స్థాయి పోటీలు నిర్వహించడం అభినందనీయమని నిర్వాహకులను అభినందించారు. ఈ పోటీల్లో వివిధ జిల్లాలకు చెందిన 60 మంది కళాకారులు పాల్గొనగా, వారు ఇచ్చిన ప్రదర్శనలు వీక్షకులను విశేషంగా ఆకర్షించాయి. అనంతరం సాయంకాలం జరిగిన బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమంలో అమెరికాకు చెందిన ప్రముఖ నాసా సైంటిస్ట్ ఒడ్డే శ్రీనివాస్ క్రేజీ స్టార్ ఆఫ్ ది ఇయర్-2023 అవార్డును జగిత్యాల చెందిన ప్రముఖ సినిమా ఫోటోగ్రాఫర్ హరీష్ పటేల్ కు, ఎడిటర్ ఆదర్శ్ పటేల్ లకు అందజేశారు. అదేవిధంగా లిటిల్ క్రేజీ స్టార్-2023 అవార్డును రామకృష్ణాపూర్ చెందిన శర్మిష్ట అశ్వత్, హైదరాబాద్ చెందిన సాయి సౌందర్య, సహన్య లకు అందించారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిలుగా విచ్చేసి, ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన యూట్యూబ్ స్టార్స్ వర్షిని వర్మ, నీతూ క్వీన్, రాజ కుమార్ లను అతిథులు ఘనంగా సన్మానించారు.



### రాష్ట్రస్థాయి పోటీలో విజేతలు

ఇట్టి రాష్ట్రస్థాయి పోటీల్లో క్లాసికల్ జూనియర్ విభాగంలో మోక్షిత ప్రథమ బహుమతి, కె శ్రీవేద ద్వితీయ బహుమతి, ఎస్ సహస్ర తృతీయ బహుమతి, జి లహరిప్రియ ప్రత్యేక బహుమతి కైవసం చేసుకున్నారు. క్లాసికల్ సోలో సీనియర్ విభాగంలో టీ లతికశ్రీ ప్రథమ బహుమతి, ఎం హరిణి ద్వితీయ బహుమతి, అదే విధంగా క్లాసికల్ డ్యూయెట్ విభాగంలో టీ సాహిత్య, జయశ్రీ ప్రథమ బహుమతి, కార్తిక,సంకీర్తన ద్వితీయ బహుమతి, క్లాసికల్ గ్రూప్ విభాగంలో వేదాన్స్ గ్రూప్ ప్రథమ బహుమతి సాధించారు. జానపదం జూనియర్ సోలో విభాగంలో కే విష్ణుప్రియ ప్రథమ బహుమతి, సీనియర్ సోలో జానపద విభాగంలో రూపశ్రీ ప్రథమ బహుమతి, శ్రీనీల ద్వితీయ బహుమతి, జానపద గ్రూపు విభాగంలో ఏబిసిడి గ్రూప్ మంచిర్యాల ప్రథమ బహుమతి, డ్యూయెట్ విభాగంలో రిషిక చెర్రీ లు గెలుపొందారు. అదేవిధంగా వెస్టన్ డాన్స్ జూనియర్ సోలో విభాగంలో వియోనా ప్రథమ బహుమతి, విష్ణుప్రియ ద్వితీయ బహుమతి, అక్షర తృతీయ బహుమతి, సీనియర్ సోలో విభాగంలో వినయ్ ప్రథమ బహుమతి, ప్రవీణ రెండవ బహుమతి, ప్రవళిక మూడో బహుమతి, సందీప్ ప్రత్యేక బహుమతులు కైవసం చేసుకున్నారు. వెస్టన్ జూనియర్ గ్రూప్ విభాగంలో విజయ్ ఎంజె డాన్ స్టూడియో వియోనా గ్రూప్ ప్రథమ బహుమతి సాధించగా విజేతలకు అతిథులు బహుమతులు అందజేసి, అభినందించారు. ఈపోటీలకు న్యాయ నిర్ణేతలుగా వెస్టన్ నృత్యాలకు వరంగల్ కు చెందిన తుమ్మల విజయ్, జానపదం, శాస్త్రీయ నృత్యాలకు హైదరాబాద్ కు చెందిన ఎం కిరణ్మయి లు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో క్రేజీ స్టార్స్ డాన్స్ అకాడమీ అధ్యక్షుడు పులిపాక శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి ఉప్పులేటి నరేష్, ఏఐటియుసి బ్రాంచ్ కార్యదర్శులు శైలేంద్ర సత్యనారాయణ, దాగం మల్లేష్, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు జే రవీందర్, తెలంగాణ ధూంధాం వ్యవస్థాపకుడు అంతడపుల నాగరాజు, జిల్లా సాంస్కృతిక సమాఖ్య కార్యదర్శి బి శాంకరి, బిఆర్ఎస్ మహిళా నాయకురాలు ఉప్పులేటి గోపిక, తోకల నిరోషా, సమిండ్ల లక్ష్మి, సిపిఐ బెల్లంపల్లి నియోజకవర్గ ఇంచార్జ్ రేగుంట చంద్రశేఖర్, జిల్లా నృత్య కళాకారుల సమాఖ్య అధ్యక్షుడు రాకం సంతోష్, సీనియర్ డ్యాన్స్ మాస్టర్లు గౌరీష్, నీలాల శ్రీనివాస్, రామగిరి అర్జున్, రిథమ్ సది, ఉడుత సాగర్, ఉప్పులేటి ప్రవీణ్ కుమార్, క్రేజీ విజయ్, ఆసం కళ్యాణ్, పులిపాక దినేష్, అంజలి, దాసరి రాజనర్సు, నెరువట్ల రాజలింగు, బైరం రాము, ఎంబడి సమ్మయ్య,ఏడుకొాల పవన్ కుమార్, మోయ్య రాంబాబు, పెసరి రవి తదితరులు పాల్గొన్నారు.

## బూరుగు వీరన్న ఆశయ సాధన కోసం పోరాడుదాం

**సిపిఐ ఎం.ఎల్ ప్రజాపంథా రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యులు చంద్రన్న**

టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్ జిల్లా ప్రతినిధి:



సిపిఐ ఎం.ఎల్ ప్రజాపంథా పార్టీ సీనియర్ నాయకులు నర్సంపేట డివిజన్ కేంద్రంలోని సర్వపురం గ్రామానికి చెందిన బూరుగు వీరన్న పది రోజుల క్రితం అనారోగ్యానికి గురై అంబులెన్స్ లో హాస్పటల్ కు వెళుతున్న క్రమంలో యాక్సిడెంట్ కు గురై, అకాల మరణం చెందడం విప్లవోద్యమానికి తీరనిలోటు అని సిపిఐ.ఎం.ఎల్. ప్రజాపంథా రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చంద్రన్న అన్నారు. ఆదివారం నర్సంపేట డివిజన్ కేంద్రంలోని సర్వాపురంలో కామ్రేడ్ బూరుగు వీరన్న సంతాపసభ కొడెం సారంగం అధ్యక్షతన జరిగింది. బూరుగు వీరన్న చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా చంద్రన్న మాట్లాడుతూ కామ్రేడ్ బూరుగు వీరన్న 35 సంవత్సరాలుగా విప్లవోద్యమ అభివృద్ధి కోసం తుదివరకు పరితపించాడని తెలిపారు. విప్లవ ప్రజా సంఘాల్లో, ముఖ్యంగా రైతు కూలి సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా నాయకునిగా ప్రజా పోరాటాల్లో క్రియాశీలక పాత్ర పోషించాడని గుర్తు చేశారు. పార్టీ అండతో ఏజెన్సీ ప్రాంతంలో పోడు భూములు తాడిత, పీడిత ప్రజలకు పంచిపెట్టాడని గుర్తు చేశారు. ప్రజలంతా బూరుగు వీరన్న ఆశయ సాధన కోసం విప్లవోద్యమంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎం.ఎల్ ప్రజాపంథా నర్సంపేట డివిజన్ సహాయ కార్యదర్శి అడ్డూరి రాజు, కత్తుల కొమురన్న, బుచ్చన్న, జవహర్ లాల్, మనోహర చారి, రాజేందర్, శేఖర్, అల్లం నారాయణ, లక్ష్మి, రమ, స్వరూప తదితరులు పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS

టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక

సోమవారం,
01-01-2024



## హుక్కా సెంటర్ పై హయత్ నగర్ ఎక్సైజ్ పోలీసుల దాడులు

టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:



నూతన సంవత్సర వేడుకల సందర్భంగా వనస్థలిపురం లోని చిలక్స్ హుక్క సెంటర్‌పై హయత్ నగర్ ఎక్సైజ్ సిఐ లక్ష్మణ్ గౌడ్ ఆద్వర్యంలో ఆదివారం దాడులు నిర్వహించడం జరిగింది. ఈ క్రమంలో హుక్కా సెంటర్ల ముసుగులో గంజాయి సేవిస్తున్న 8 మంది నిందితులను హయత్ నగర్ ఎక్సైజ్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా హయత్ నగర్ ఎక్సైజ్ స్టేషన్ సీఐ టి. లక్ష్మణ్ గౌడ్ మాట్లాడుతూ హుక్కా సెంటర్ నిర్వాహకులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. చట్ట విరుద్ధంగా ఎవరైనా మత్తు పదార్థాలు సేవించిన విక్రయించిన రవాణా చేసిన కఠిన చర్యలు తప్పవని సిఐ టి.లక్ష్మణ్ గౌడ్ హెచ్చరించారు.

## దాటవేతలొద్దు..

(మొదటి పేజీ తరువాయి)..



బీఆర్ఎస్ సీనియ ర్ నేత, మాజీమంత్రి తన్నీరు హరీశ్‌రావు వ్యాఖ్యానించారు. తాను ఇటీవల పలు జిల్లాల్లో పర్యటించినప్పుడు ఇదే అనుమానా న్ని పలువురు వ్యక్తం చేశారని ఆయన తెలిపారు. అందువల్ల ఆరు గ్యారెంటీలపై ఎగవేతలు, దాటవేతలు, కోతలొద్దంటూ ప్రభుత్వానికి సూచించారు. ఫిబ్రవరి చివరి వారంలో లోక్‌సభ ఎన్నికల కోడ్ రానుందనే వార్తల నేపథ్యంలో ఆ లోపే (ఫిబ్రవరి 20) వాటిపై ఒక విధానపరమైన నిర్ణయం తీసుకోవాలని కోరారు. ఎంపీ ఎలక్షన్ల కారణంగా రాష్ట్ర ప్రభుత్వం ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌ను ప్రవేశపెట్టేందుకు రంగం సిద్ధం చేస్తోందనీ, అలా కాకుండా పూర్తిస్థాయి బడ్జెట్‌ను ప్రవేశపెడితేనే హామీల అమలు సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. ఆదివారం హైదరాబాద్‌లోని బీఆర్ఎస్ శాసనసభాపక్ష కార్యాలయంలో హరీశ్‌రావు మీడియాతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. ఎన్నికల్లో కాంగ్రెస్ హామీనిచ్చిన ఆరు గ్యారెంటీలు, ప్రజా పాలన, అసెంబ్లీలో ప్రవేశపెట్టిన శ్వేతపత్రాలు, యాసంగి పంటకు బోనస్, లోక్‌సభ ఎన్నికలు తదితరాంశాలను ఆయన ఈ సందర్భంగా ప్రస్తావించారు. పాత్రికేయులు అడిగిన వివిధ ప్రశ్నలకు సమాధానాలిచ్చారు. అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామంటూ కాంగ్రెస్ ప్రకటించిందని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఆ గడువు మార్చి 17తో ముగుస్తుందని తెలిపారు. ఈలోపే లోక్‌సభ ఎన్నికల నోటిఫికేషన్, కోడ్ రానున్నాయని వివరించారు. అలాంటప్పుడు ఆ కోడ్ పేరుతో ఆరు గ్యారెంటీల అమల్లో జాప్యం జరిగే అవకాశముందని చెప్పారు. అందువల్ల ఈ లోపే వాటిపై ప్రభుత్వం ఒక విధానపరమైన నిర్ణయం తీసుకోవాలని సూచించారు. ఆ వెంటనే జీవోలు, మార్గదర్శకాలు విడుదల చేయటం ద్వారా ఆరు గ్యారెంటీల అమలుకు ఎలాంటి అడ్డంకులు (ఆన్ గోయింగ్ స్కీమ్స్ అవుతాయి కాబట్టి) లేకుండా చూసుకోవాలని విజ్ఞప్తి చేశారు. దీంతోపాటు ప్రభుత్వం ప్రవేశపెట్టబోయే ఓటాన్ అకౌంట్ బడ్జెట్ కూడా హామీల అమలుకు ప్రతిబంధకంగా మారనుందని హెచ్చరించారు. ఆ బడ్జెట్‌లో ఏ పద్దుకు ఎన్ని నిధులు, ఎంత కేటాయింపులు అనే విషయం ఉండబోదన్నారు. అందువల్ల ఫిబ్రవరిలోనే పూర్తి స్థాయి బడ్జెట్‌ను ప్రవేశపెట్టటం ద్వారా గ్యారెంటీల అమలుకు పూనుకోవాలనీ, తద్వారా ప్రజల పట్ల చిత్తశుద్ధిని నిరుపించుకోవాలని ప్రభుత్వానికి సవాల్ విసిరారు. అందుకోసం ఇప్పటి నుంచే వివిధ పథకాలను గ్రౌండింగ్ చేయాలని కోరారు.

## బాలికను మంటల్లోకి విసిరేసిన తండ్రి..



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ నియోజకవర్గం బీర్కూరు మండలంలో విషాదం చోటుచేసుకుంది. ఓ తండ్రి తన ఏడేళ్ల కుమార్తెను కాలుతున్న గడ్డివాము మంటల్లో విసిరేశాడు. ఆదివారం జరిగిన సంఘటన స్థానికైనా కలకలం రేపింది. స్థానికుల కథనం ప్రకారం.. బీర్కూరు మండలంలోని బరంగేడిగిలో ఓ గడ్డివాముకి నిప్పు అంటుకుంది. అక్కడే ఆడుకుంటున్న చిన్నారుల వల్లే నిప్పు అంటుకుందని గంగాధర్ ఆరోపించారు. మీ కుమార్తె అంకిత మా గడ్డివాముకు నిప్పంటించింది అంటూ గంగాధర్- సాయిలతో గొడవపడ్డాడు. అప్పటికే మద్యం మత్తులో ఉన్న సాయిలు కోపంతో తన కుమార్తె అంకితను కాలుతున్న గడ్డివాములోకి విసిరేశాడు. వెంటనే అప్రమత్తమైన గంగాధర్ గడ్డివాములోకి దూకి పాపను రక్షించాడు. బాలికకు కాలిన గాయాలవగా చికిత్స నిమిత్తం 108 వాహనంలో బాన్సువాడ ప్రాంతీయ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం చిన్నారి ఆరోగ్యం నిలకడగానే ఉందని వైద్యుడు తెలిపారు.

## ఆటుపోట్లను అధిగమించి డాక్టరేట్ అందుకున్న సంద శ్రీదేవి

### సంద శ్రీదేవికి మార్గదర్శిగా నిలిచిన డాక్టర్ జహీదా బేగం

టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:





జీవితంలో ఎదురయ్యే ఒడిదుడుకులను అధిగమించి తను అనుకునే లక్ష్యాన్ని చేరువయ్యేందుకు ఎన్నో కష్టనష్టాలకు ఎదుర్కొడ్డి నిలిచి ఉస్మానియా యూనివర్సిటీ నుండి గౌరవ డాక్టరేట్ పట్టాను అందుకున్నారు. డాక్టర్ సంద శ్రీదేవి. **మారుమూల గ్రామంలో** జన్మించి నల్లగొండ జిల్లా కేతేపల్లి మండలం ఇనుపముల మారుమూల గ్రామంలో సంద బాలయ్య తేరోజమ్మలకు ఏడవ సంతానంగా జన్మించిన శ్రీదేవి చిన్ననాటి నుండి ఎన్నో కుటుంబ ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొన్నారు. ప్రాథమిక విద్యాభ్యాసాన్ని స్థానిక ప్రభుత్వ కళాశాలలో పూర్తిచేసి చేశారు. ఆ సమయంలో తన పొలిటికల్ సైన్స్ లెక్చరర్ డాక్టర్ జహీదా బేగం వెన్ను తట్టి ప్రోత్సహించడంతో ఎంబీఏ పూర్తి చేసి టీచింగ్ రంగంలో తాత్కాలికంగా విధులు నిర్వర్తించారు. ఈ క్రమంలో వృత్తిపరమైన ఇబ్బందులు ఎదురవడంతో పాటు అదే సమయంలో తన తండ్రి, సోదరుడు మరణాలు శ్రీదేవిని మరింతగా కృంగదీశాయి. ఇదే సమయంలో డాక్టర్ జహీదా బేగం శ్రీదేవిలో మానసిక ధైర్యాన్ని నింపి జీవితంలో సమస్యలు అనేవి సముద్రంలో అలల వంటివని చిన్నచిన్న సమస్యలకు కృంగిపోతే జీవితంలో ముందడుగు వేయలేమంటూ సమస్యలను అధిగమించి నేటి అమ్మాయిలకు ఆదర్శంగా నిలవాలం టూ ఆమెలో ఆత్మస్థైర్యాన్ని నూరిపోశారు. ఆమె ఇచ్చిన స్ఫూర్తితో పిహెచ్‌డి పరీక్ష రాసి ప్రొఫెసర్ సంపత్ కుమార్ మార్గదర్శకంలో పరిశోధన పూర్తి చేసి నేడు ఆమె గౌరవ డాక్టరేట్ దక్కించుకోవడం జరిగింది. తాను రాసిన పరిశోధనా గ్రంథాన్ని యుక్త వయస్సులోనే ఓ ప్రమాదంలో మృతి చెందిన తన సోదరుడు సంద నాగార్జునకు జ్ఞాపకార్థముగా అంకితమి చ్చారు **శ్రీదేవి తనకంటూ ఒక ప్రత్యేకతను చాటుకుంటూ** పీహెచ్‌డి పరిశోధనలో భాగంగా దుబాయిలో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె పవర్ పాయింట్ ప్రజెంటేషన్ చేసి అందరి చేత అభినందనలు అందుకున్నారు. చారిత్రాత్మకమైన ఉస్మానియా యూనివర్సిటీలో బిజినెస్ మేనేజ్మెంట్ కళాశాల మేనేజ్మెంట్ విభాగంలో పరిశోధన విద్యార్థినిగా 2018 సంవ త్సరంలో రిజిస్టర్ అయ్యారు. ప్రొఫెసర్ సంపత్ కుమార్ పర్య వేక్షణలో పరిశోధన అంశం ఇన్ఫర్మేషన్ టెక్నాలజీలో మహిళలు పురోగతిలో ఎదుర్కొంటున్న అడ్డంకులు అనే అంశాన్ని సమర్పించి ఈనెల 29న ఉస్మానియా యూనివర్సిటీ నుండి గౌరవ డాక్టరేట్ పట్టాను అందుకున్నారు. గౌరవ డాక్టరేట్ అందుకొని తమ గ్రామానికి పేరు ప్రఖ్యాతులు సంపాదించి పెట్టిన శ్రీదేవిని గ్రామస్తులు అభినందనలతో ముంచెత్తుతు న్నారు. **ఆత్మస్థైర్యంతో ముందడుగు వేస్తే..** జీవితంలో వరుసగా ఆర్థిక పరిస్థితులు సమస్యలు చుట్టుముట్టడంతో జీవితం పై విరక్తి చెందుతున్న తరుణంలో చీకటిలో చిరు దివ్వెల నేనున్నానంటూ కొండంత భరోసా కల్పించి జీవితంపై ఆశలు రేకెత్తించిన గొప్ప వ్యక్తి డాక్టర్ జహీదాబేగం అని శ్రీదేవి అన్నారు. ఆమె అందించిన కొండంత మనోధైర్యంతో నేడు తన కల సాకారమైందన్నారు. జీవితంలో ఎన్ని కష్ట నష్టాలు ఎదురైన ముందుకు దూసుకుపోవాలని మొండి ధైర్యాన్ని ఆమె ఇచ్చారన్నారు. తనలాంటి ఎందరో యువతులకు ఆమె సంద్రంలోని నావకు చుక్కానిలా దారి చూపుతుందన్నారు. పరిశోధనలో తనకు సహకరించిన డిపార్ట్మెంట్ మెంట్ కు శ్రీదేవి కృతజ్ఞతలు తెలియజేశారు. చంద **శ్రీదేవి భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి నేటి యువతకు ఆదర్శంగా నిలవాలని ఆశిద్దాం.**

## ఐనవోలు మహాజాతరపై సమీక్షా సమావేశం

### తెలంగాణలో అత్యంత విశిష్టత కలిగిన దేవాలయాల్లో ఐనవోలు శ్రీ మల్లిఖార్జున స్వామి దేవస్థానం ఒకటి

### తెలంగాణ రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ

టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్ జిల్లా ప్రతినిధి:



సంక్రాంతి పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని ఐనవోలు శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానంలో జరిగే మహజాతరపై ఆదివారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమిక్ష సమావేశానికి ముఖ్య అతిథిలుగా తెలంగాణ రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ, వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్.నాగరాజులు పాల్గొని, శ్రీ మల్లికార్జున స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ...



తెలంగాణ రాష్ట్రంలో అత్యంత విశిష్టత కలిగిన దేవస్థానాలలో ఐనవోలు మల్లికార్జున స్వామి దేవస్థానం ఒకటని కొని యాడారు. సంక్రాంతి పర్వదినం మొదలుకుని ఉగాది పండుగ వరకు కొనసాగే ఈ మహాజాతర కు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొంటారని, ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరకుండా పోలీసుశాఖ భద్రత చర్యలు తీసుకోవాలని, గత జాతరలో కంటే ఈ సారి ఎక్కువ పోలీసు సిబ్బందిని నియమించాలని డీసీపీకి ఆదేశాలు జారీచేశారు. దేశంలో, రాష్ట్రంలో రోజు రోజుకు కరోనా కేసులు నమోదు అవుతున్నాయి. ఈ సారి సమ్మక్క, సారలమ్మ జాతర కూడా ఉండటంతో ప్రతి సారి వచ్చే భక్తులకంటే ఈ సారి లక్షల మంది భక్తులు పెరిగే అవకాశాలు ఎక్కువగా ఉండటంతో శానిటేషన్ సిబ్బందిని రెండింతలుగా పెంచాలని, జాతరలో ఎక్కడైన పారిశుద్యలోపం కనిపించినా తీవ్రమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. జాతరకు వచ్చే భక్తులు తమవెంట స్టీల్ గ్లాసులు, ప్లేట్స్ వంటి సామాగ్రిని వెంట తీసుకురావాలని, భక్తులు సహకరించి, ప్లాస్టిక్ నిషేధం వైపు అడుగులు వేయాలని కోరారు. జాతరలో పారిశుధ్యంతో పాటు, మెడికల్ ఆఫీసర్లు, మెడికల్ వాలంటీర్లు అందుబాటులో ఉండాలని, దేవాలయ ప్రాం గణంలో 3అంబులెన్సులను అందుబాటులో ఉండేలా చూడాలని డీఎంహెచ్ఓకి సూచించారు. దేవాలయ ప్రాంగణంలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా చూసుకోవాలని, గర్భిణీ స్త్రీలు, బాలింతలు, వికలాంగులకు బ్యాటరీ వెహికిల్స్ ను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఎవరైనా అస్వస్థతకు గురైతే వెంటనే శస్త్ర చికిత్స అందుబాటులో ఉండేవిధంగా ఆశావర్కర్ల సేవలను కూడా జాతరలో ఉపయోగించుకోవాలని అన్నారు. జాతరలో భక్తుల సౌకర్యార్థం స్నానఘట్టాలను, మరుగుదొడ్లను, విడిది స్థలాలను, చలువపందిల్లను ఏర్పా ట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని, అందు కు జనరేటర్లను కూడా ఏర్పాటు చేయాలని విద్యుత్ అధికారులకు సూచించారు. జాతరలో స్టాల్స్, దుకాణాల వారికి సరైన గైడెన్స్ ఇచ్చి, భక్తులకు ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని, జాతరకు ఇరువైపులా రెండు కుంటలు (చెరువులు) ఉన్నందున, వాటికి సరైన ఫెన్సింగ్ నిర్మాణం ఏర్పాటు చేయాలని సూచించారు. గుడిలోకి వెళ్లే దారిలో బారి గేడ్లను ఏర్పాట్లు చేసి, భక్తులకు స్వామివారి సంపూర్ణ దర్శనం కలిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. దేవాలయ ప్రాంగణంలో ఎలాంటి బెల్టు షాపులు, వైన్స్ లు లేకుండా తొలగించి, దేవాలయ పురాతన ఆచారాలను కాపాడుకోవడంలో ఎక్సైజ్ శాఖ అధికారులు ముందుండాలని సూచించారు. ఈ జాతరకు ఇతర రాష్ట్రాల నుండి కూడా భారీ సంఖ్యలో భక్తులు పాల్గొంటారు. కావున ముఖ్యంగా అర్.టీ.సి వారి సేవలు అంత్యంత కీలకం. మేడారం నుండి కొమురవెల్లి వయా ఐనవోలు జాతరకు అధిక సంఖ్యలో భక్తులు వస్తారు. కాబట్టి సరైన ప్రతిపాదనలతో మార్గాలను ఎంచుకొని బస్ సౌకర్యాల ను, తాత్కాలిక బస్ స్టేషన్ ని ఆర్.టీ.సి వారు నిర్మించుకోవాలని కోరారు. వాహనాలకు ప్రత్యేక పార్కింగ్ స్థలాలను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, అడిషనల్ కలెక్టర్, ఆలయ ఈఓ అద్దంకి నాగేశ్వర్ రావు, జెడ్పీటీసీ గజ్జెల శ్రీరాములు, ఎంపీపీ మార్నేని మధుమతి రవీందర్ రావు, స్థానిక ప్రజా ప్రతినిధులు, పోలీసు అధికారులు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ కలకలం

### న్యూ ఇయర్ వేడుకల సందర్భంగా పటిష్ట నిఘా

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

న్యూ ఇయర్ వేడుకల వేళ హైదరాబాద్‌లో డ్రగ్స్ కలకలం రేపాయి. జూబ్లీహిల్స్ లో డ్రగ్స్ విక్రయిస్తున్న ఇద్దరు విద్యార్థులను పోలీసులు ఆదివారం అరెస్ట్ చేశారు. ఢిల్లీ, పంజాబ్ నుంచి డ్రగ్స్ తీ సుకొచ్చి విక్రయిస్తున్నట్లు వెల్లడించా రు. 100 గ్రాముల ఎండిఎంఎ, 26 గ్రాముల కొకైన్, 29 గ్రాముల బ్రౌన్ షుగర్ ప్యాకెట్స్ సీజ్ చేశారు. పంజాబ్ లోని ఓ ప్రముఖ యూనివర్శిటీలో చదువుతున్న ఇద్దరు విద్యార్థులు నవీన్, సాయిలను అరెస్ట్ చేశారు. న్యూ ఇయర్ కోసం పెద్ద ఎత్తున డ్రగ్స్ విక్రయించేందుకు తెచ్చినట్లు తెలుస్తోంది. కాగా, హైదరాబాద్‌లో బ్రౌన్ షుగర్ బయటపడడం ఇదే తొలిసారి. విలాసవంతమైన జీవితానికి అలవాటు పడి అప్పులు చేసి వాటిని తీర్చేందుకు ఇలా డ్రగ్స్ విక్రయాలకు పాల్పడుతున్నట్లు పోలీసులు వెల్లడించారు. అటు, రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోనూ ఓ సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ ఇంట్లో ఎస్వోటీ పోలీసులు డ్రగ్స్ స్వాధీనం చేసుకున్నారు. శివరాంపల్లిలోని ఓ అపార్ట్ మెంట్‌లో ఉంటున్న సాఫ్ట్ వేర్ ఉద్యోగిని ఇంట్లో రూ.2 లక్షల విలువైన 7.5 గ్రాముల డ్రగ్స్‌ను పోలీసులు పక్కా సమాచారంతో పట్టుకున్నారు. ముగ్గురిని అరెస్ట్ చేసిన పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. డ్రగ్స్ బెంగుళూరు నుంచి హైదరాబాద్కు తీసుకొచ్చినట్లు గుర్తించారు. నగరంలోని మీర్‌పేటలోనూ డ్రగ్స్ తరలిస్తోన్న ముఠాను ఎల్బీనగర్ ఎస్వోటీ పోలీసులు అరెస్ట్ చేశారు. న్యూ ఇయర్ వేడుకల్లో మత్తు పదార్థాలు విక్రయించేందుకు ముగ్గురు సభ్యుల ముఠా ప్రయత్నాలు చేస్తుండగా, పక్కా సమాచారంతో వారిని పట్టుకున్నారు. రాజస్థాన్ నుంచి ఈ ముఠా డ్రగ్స్ తీసుకొచ్చి విక్రయిస్తున్నట్లు గుర్తించారు. నిందితుల నుంచి 15 గ్రాముల హెరాయిన్, రూ.10 వేలు, ఓ బైక్, 3 మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. ఉస్మానియా యూనివర్సిటీ పోలీస్‌స్టేషన్ పరిధిలో గంజాయి విక్రయిస్తున్న ఇద్దరు వ్యక్తులను పోలీసులు అరెస్టు చేశారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948189066